




నేటి దినపత్రిక

# సూర్య

అన్నమయ్య

www.suryaa.com

బుధవారం | 8 అక్టోబర్ 2025

పేజీలు 8




## ముఖ్యమంత్రి చేతుల మీదుగా స్వచ్ఛ హాస్టల్ అవార్డు

### -విజయవాడలో అవార్డ్ అందుకున్న అధికారులు

**పుల్లంపేట,మేజర్ న్యూస్:** రాష్ట్రస్థాయిలో ఉత్తమ స్వచ్ఛ బాలుర వసతి గృహంగా పుల్లంపేట హాస్టల్ తరుపున అధికారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. విజయవాడలో జరిగిన కార్యక్రమంలో అవార్డు అందుకోవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హాస్టల్ వార్డెన్ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ పుల్లంపేట బాలుర సమీకృత వసతిగృహం రాష్ట్రస్థాయిలో అవార్డు సాధించడం చాలా ఆనందంగా ఉందని, రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం ఎంతో గర్వంగా ఉందనీ, అలాగే ఎంతో బాధ్యతను తెలియజేస్తుందని, భవిష్యత్తులో మరింతగా హాస్టల్ నిర్వహణలో, విద్యార్థుల భద్రత లోను, వారి విద్యాభ్యాసంలోనూ, పరిసరాలను పచ్చనిచెట్లతో ఏర్పాటు చేయడంలోనూ అధిక ప్రాధాన్యత కల్పిస్తానని, అలాగే కిచెన్ గార్డెన్ ఏర్పాటుచేసి హాస్టల్‌కు కావలసిన కూరగాయలు, విద్యార్థులకు కావలసిన ఫలాలు లభించేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు. విద్యార్థులకు అందించే ఆహారంలో నాణ్యతతోపాటు మంచిరుచిని కూడా అందిస్తామని, ఈ అవార్డు రావడానికి మాకు అన్ని విధాలా సహకరించిన జిల్లాస్థాయి అధికారులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని, భవిష్యత్తులో మరింతగా మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలియజేశారు.



## పాఠశాలలు భవిష్యత్తుకు పునాదులు

- 91 వ వార్షికోత్సవంకు హాజరవడం ఆనందంగా ఉంది
- ప్రతి పాఠశాల దేవాలయం తో సమానం,,
- పూర్వపు విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి చేయూత అందించాలి
- రాజంపేట టిడిపి ఇంచార్జి చమర్తి జగన్ మోహన్ రాజు



**రాజంపేట,మేజర్ న్యూస్:** పాఠశాల లు భవిష్యత్తు పునాదులు అని, ప్రతి పాఠశాలను దేవాలయంగా భావించి క్రమశిక్షణతో ముందుకు వెళితే ఉన్నత శిఖరాలకు ఎదగవచ్చని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. మంగళవారం రాజంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల సెంట్రల్ హాల్లో పూర్వపు విద్యార్థులచే నిర్వహించిన కమ్మ డిస్టిక్ బోర్డ్ హైస్కూల్ 91 వ వార్షికోత్సవ వేడుకలకు చమర్తి జగన్మోహన్ రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వపు విద్యార్థులు వార్షికోత్సవ వేడుకలు చేయడం చాలా ఆనందంగా ఉందని, 91 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం వందలాది మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్చుకునేందుకు నిలయంగా మారిన పాఠశాలలో తాను ముఖ్యఅతిథిగా ఆవిర్భావ దినోత్సవం వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని, ప్రతి పూర్వపు విద్యార్థి వారు చదువుకున్న పాఠశాల విషయంలో చేయూతను అందిస్తే ప్రతి పాఠశాల మౌలిక వసతులతో కనకలాడుతుందని ఆయన తెలియజేశారు. పాఠశాలలను దేవాలయంగా, ఉపాధ్యాయులను దేవుళ్ళగా భావిస్తే భవిష్యత్తులో అడగకుండానే వరాలు లభిస్తాయని, అందుకే ప్రతి విద్యార్థి తమ చదువుకున్న పాఠశాలతో పాటు గురువులను కూడా గౌరవించాలని ఆయన తెలియజేశారు.

## ఈసారైనా ప్రజలకు ఉపయోగపడేనా?

### -సర్వసభ్య సమావేశాలు తూతూ మంత్రమేనా

### -సర్వసభ్య సమావేశాలతో ప్రజలకు ఒరిగిందేమిటి

### -80 లక్షల నిధులు ఏమయ్యాయి

**చిట్వేలి, మేజర్ న్యూస్:**మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం అంటే సర్పంచులకు,ఎంపీటీసీలకు చానా కీలకమైన సమావేశం కానీ చిట్వేలి మండలంలో జరిగే సర్వసభ్య సమావేశం సమావేశంగా బయట ప్రచారం జరుగుతుంది. 2019 నుండి ఇప్పటివరకు సర్వసభ్య సమావేశంలో ఒక్కటైన ఒరిగిందేమీ లేదని విమర్శలు గుప్పుమంటున్నాయి. గత ప్రభుత్వ ఐదు సంవత్సరాలలో సమావేశం జరిగినప్పుడల్లా అజెండా అంశాలపై నిలదీసిన వారిలో మండలంలోని రాజు కుంట సర్పంచ్, ఎంపీటీసీ, నిలిచారు. ఎన్ని సమావేశాలు జరిగిన అజెండాలు చెప్పుకుంటూ పోవడం తప్ప ఒక్క అజెండా అయినా నెరవేర్చిన దాఖలాలు ఉన్నాయని సర్పంచులు ఎంపీటీసీలు గుసగుసలాడుకుండే వారే తప్ప ఒక్కరైనా నిలదీసి అడిగే వారు కాదని అది అందరికీ తెలిసిందేనని సమావేశం అనంతరం బయటికి వచ్చిన తరువాత మాట్లాడుకునే మాటలు ఇవే. వైద్య ఆరోగ్యము, త్రాగునీరు, వ్యవసాయంపై, కీలకమైనది ఉపాధి హామీ, పేద ప్రజలకు గృహాల నిర్మాణం, ఆర్టీసీ, నీటిపారుదల శాఖ, అటవీ శాఖ, విద్యుత్ శాఖ, రెవిన్యూ శాఖ, పశు సంవర్ధక శాఖ, 24 శాఖల్లో 16 శాఖలపై అజెండా అంశాలను సర్వసభ్య సమావేశంలో ఆయా శాఖకు సంబంధించిన అధికారి మైకు పట్టుకుని చెప్పడమే తప్ప ఒక్క అజెండా అయినా ఇప్పటివరకు నెరవేర్చిన దాఖలాలు ఉన్నాయా అని ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. గత ప్రభుత్వంలో సర్వసభ్య సమావేశం అంటే మండల అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంతోనే అజెండా అంశాలను తీర్మానించి మరలా మూడు నెలల తర్వాత నిర్వహించే సమావేశానికి అజెండా అంశాలను తెలియజేయాలి. కానీ మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఇలాంటి అన్నిటికీ చోటు ఉండదు మేము చెప్పిందే మాట మేము చేసేది ఆట అన్నట్టుగా సాగింది ఐదు సంవత్సరాలు అలా జరిగిన ఆ ఐదు సంవత్సరాల పాటు రాజు కుంట గ్రామపంచాయతీ కి చెందిన ఇద్దరు ప్రజాప్రతినిధులు ఆ గ్రామపంచాయతీ నుండి అజెండా అంశాలపై పోరాడిన వారిలో ఉన్నారు. ఎందుకంటే స్వతంత్ర అభ్యర్థులుగా గెలిచిన వారు ప్రజల పక్షాన అజెండా అంశాలపై నిలదీసేవారు. 80 లక్షల రూపాయల మండల పరిషత్ నిధులు ఏమయ్యాయో ఎవరికీ తెలియదు లెక్క పక్కలేని ఆ నిధులు పక్కదారి మల్లయ్య

మిగతా 2లో

## స్కూల్ గేమ్స్ పోటీలు నామమాత్రమే..?

### -పాల్గొన్నవి నాలుగు పాఠశాలలు మాత్రమే.

### -మండలంలో ఉన్న మిగిలిన పాఠశాలలో క్రీడలు లేవా?

### -ఎందుకు పాల్గొనలేదో అడిగేది ఎవరు..?

### -పిల్లలకు క్రీడా లంటే ఇష్టం లేదా.. లేక పాఠశాల వారు పంపరా..?

### -మండల విద్యా శాఖ అధికారి పర్యవేక్షణ ఉందా..

**నందలూరు, మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలల యాజమాన్యం పిల్లలకు క్రీడలపై అవగాహన కల్పించడంలో విఫలం అయ్యారని చెప్పవచ్చు. దీనికి నిదర్శనం మంగళ వారం జిల్లా పరిషత్ క్రీడా మైదానంలో జరిగిన ఎస్ జి యఫ్. క్రీడా పోటీలే.. మండలంలో సుమారుగా పదుల సంఖ్యలో ప్రవేటు, ఆరు నుండి ఏడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. వీటి నుండి నాలుగు అంటే నాలుగు పాఠశాలలు పాఠశాలలు మాత్రమే పోటీలలో పాల్గొనడం జరిగింది. దీని బట్టి చూస్తే తెలుస్తుంది విద్యార్థులకు చదువుతోపాటు, క్రీడలు అవసరం అని ఎక్కడ మీటింగులు పెట్టిన మండల విద్యా శాఖ అధికారి, ఉపాధ్యాయులు రాజకీయ నాయకులు మాదిరిగా ఉపన్యాసాలు ఇస్తుంటారు,

మిగతా 2లో



సూర్య
www.suryaa.com

బుధవారం
8 అక్టోబర్ 2025



## ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మండలంలోని కోనేటివారి పల్లి పంచాయతీ తలారివారిపల్లి మంగళ వారం శ్రీ భగవాన్ వాల్మీకి మహర్షి ఆలయంలో జయంతి వేడుకలలో భాగంగా జెపి నగర్ మరియు కేసీ నగర్ వాల్మీకి బంధువులు గ్రామ పెద్దలు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమము చెక్కల భజనలు కోలాటాలు రాత్రి అంగరంగ వైభవంగా నిర్వహించారు. రామాయణం సృష్టికర్త వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వాల్మీకి నాయకులు మాట్లాడుతూ వాల్మీకుల సంక్షేమానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మరింత కృషి చేయాలన్నారు.

## తండ్రి జ్ఞాపకార్థం పారిశుద్ధ్య కార్మికులకు ఆహార పట్నాల పంపిణీ



**చిట్వేలి, మేజర్ న్యూస్:** తండ్రి జ్ఞాపకార్థం కొడుకు పారిశుద్ధ్య కార్మికులకు ఆహార పొట్లాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం, దేవ మార్చిపల్లి గ్రామానికి చెందిన ఇండ్ల భాస్కర్, మరణించి సంవత్సరం పూర్తయిన సందర్భంగా తండ్రి జ్ఞాపకార్థం కొడుకు ఇండ్ల శ్యాం కుమార్, చిట్వేలి ఉపసర్పంచ్ చౌడవరం ఉమామహేశ్వర్ రెడ్డి,తో కలిసి పారిశుద్ధ్య కార్మికులకు ఆహార పొట్లాల పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా చోడవరం ఉమామహేశ్వర్ రెడ్డి, మాట్లాడుతూ తండ్రి జ్ఞాపకార్థం కొడుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఆయన ఆత్మకు శాంతి చేకూరుతుందని అన్నారు. పితృదేవతల రుణం తీర్చుకోలేనిది అన్నారు. తండ్రి పేరిట ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తారని కుమారుడు తెలపడంతో మేమందరం కూడా ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవడం మాకెంతో గర్వకారణంగా ఉందని ఆయన అన్నారు. అనంతరం శ్యాం కుమార్ ,మాట్లాడుతూ తండ్రి పేరిట పదిమంది కడుపు నింపడం లో ఉండే ఆనందం ఎందులో లేదన్నారు. అన్ని దానాల్లే కల్లా అన్నదానం మిన్న అన్న పెద్దల మాట నిజమన్నారు. ఈ అవకాశంలో అందరూ పాలుపంచుకొని పెద్దల చేతుల మీదుగా పారిశుద్ధ్య కార్మికులకు ఆహార పొట్లాలు అందించడం ఆనందాన్ని కలిగించిందన్నారు. ఈ కార్యక్రమంలో ముని బాబు, చిట్వేలి గ్రామపంచాయతీ సిబ్బంది శ్యామ్ ఏసీ మెకానిక్ సిబ్బంది పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## ఈసారైనా ప్రజలకు ఉపయోగపడేనా?

**(మొదటి పేజీ తరువాయి)**అన్న విమర్శలు లేకపోలేదు. అప్పటిలో అడిగితే సమాధానం చెప్పే వారే లేరు ఎందుకంటే అప్పటిలో ఏమి జరుగుతా వుందో మండలంలో ప్రతి ఒక్క సర్పంచికి ఎంపిటిసి కి తెలుసు కానీ అడిగే ధైర్యం చేసేవారు కాదు. కూటమి ప్రభుత్వం ఏర్పడి సుమారు ఒకటిన్నర సంవత్సరం అవుతున్న ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఎన్నిసార్లు నిర్వహించారు. గత ఐదు సంవత్సరాలలో జరిగిన వాటిపై ఆరా తీశారా నిధులు పక్కదారి మల్లయ్య అన్న మాటలు బయట వినపడుతున్న ఆ లెక్కలు చూశారా అన్న ప్రశ్నకు సమాధానం ఇచ్చే వారే లేకపోయారు. హమ్మయ్య మొన్న ఎవరు అడిగే వారు లేదులే అని 80 లక్షల స్వాహా చేసిన అధికారులు వెళ్లిపోయారు. ప్రజాధనం పక్కదారి పట్టడం మండల అభివృద్ధికి ఉపయోగపడకపోవడం ఎంత దారుణమని అడిగిన వారు ఒక్కరు కూడా లేకపోయారు. ఇప్పటికైనా సర్వసభ్య సమావేశంలో 21 గ్రామపంచాయతీల్లో సర్పంచులకు కూటమి ప్రభుత్వంలోనైనా పెద్దపీట వేసి ఆ గ్రామాల అభివృద్ధి పై శ్రద్ధ చూపుతారా అన్న మాటలు సర్పంచుల నోట వినపడుతూనే ఉన్నాయి. ఇక రెండు మూడు నెలల్లో సర్పంచుల పదవీకాలం పూర్తి కానుంది. సర్పంచులను సైతం లెక్కచేయని ప్రభుత్వం ఏదైనా ఉందంటే గత ప్రభుత్వమేనని సర్పంచులే చెబుతున్నారు. కూటమి ప్రభుత్వమైన అజెండా అంశాలను సమావేశంలో వెల్లడించినప్పుడు ముఖ్యమైన వాటిపై చొరవచూపాలసింది ఎవరు నిధులు తేవాల్సింది ఎవరు? మండలాన్ని అభివృద్ధి పరచాల్సింది ఎవరు ఈ మాటలన్నీ ప్రశ్నలు గానే మిగిలిపోతున్నాయి తప్ప ఒక్క అజెండా పైన అయినా కచ్చితంగా విధివిధానాలను తెచ్చిన ఒక్కటైనా చూద్దామంటే లేదన్న మాటలు సర్పంచులే వారి నోటి ద్వారా బయట చెప్పుకుంటున్న మాట. అజెండా అంశాలను తీర్మానించాల్సిన అవసరం ఉందా లేదా తీర్మానం చేసిన వాటిని మరలా సమావేశం నిర్వహించినప్పుడు ఈ తీర్మానానికి ఈ పని చేశాము అని చెప్పేది ఎవరు అన్న మాట ప్రశ్న గానే మిగిలిపోతుంది. ప్రశ్నకు సమాధానం ఉంటేనే మండలం అభివృద్ధి వైపు పయనిస్తుందని సర్వసభ్య సమావేశానికి వచ్చిన అధికారులు సైతం నాయకుల ముందర ప్రజాప్రతినిధుల ఎదుట మైక్ లో మాట్లాడడం ఒక బట్టీ పట్టడం తప్ప ప్రభుత్వం ప్రవేశపెట్టిన విధానాల లెక్కలు ఒక్క అధికారి దగ్గర కూడా ఉండవు ప్రతి సర్వసభ్య సమావేశంలో జరుగుతున్నదంతా ఇదే కానీ అధికారులు మాత్రం ప్రతి మూడు నెలలకు ఒకసారి మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించాలి కాబట్టి ఆ ప్రకారం సభలు నిర్వహిస్తారే తప్ప ముఖ్యమైన ప్రజలకు అవసరమైన వాటిపై అజెండా అంశాల్లో చర్చకు రాకుండా పోవడం ప్రజలు ఆలోచించే పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికీ 21 గ్రామపంచాయతీలోకి గాను కె ఎస్ అగ్రహారం, గ్రామపంచాయతీ లోని అంబేద్కర్ సర్కిల్ వద్ద పారిశుద్ధ్యం, త్రాగునీరు, వీధి దీపాలు, ఊసే లేదు అక్కడున్న కుటుంబాల నుండి రాబడి మాత్రం గుంజుతున్నారన్న వాస్తవాలు బయటపడుతున్న ఉన్నత స్థాయి అధికారులు ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు గుప్పుమంటున్నాయి. ఇకనైనా సర్వసభ్య సమావేశంలో మండల అభివృద్ధిపై ప్రత్యేక చొరవ చూపుతారని మండల ప్రజలు ఆశతో ఎదురుచూస్తున్నారు.

## స్కూల్ గేమ్స్ పోటీలు నామమాత్రమే..?



**(మొదటి పేజీ తరువాయి)**అవి అచరణ సాధ్యం కానిది నేడు తెలిసింది. విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని అందరికీ తెలుసు, మరి పాఠశాలలు ఎందుకు ఆచరణలో పెట్టడం లేదు అర్థం కానీ ప్రశ్న. రాష్ట్ర స్థాయి లో ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం క్రీడా పోటీలు నిర్వహణకు మండలానికి ఒక కో ఆర్డినేటర్ ను ఏర్పాటు చేసి విద్యార్థుల ప్రతిభ వెలికి తీయాలని ఈ పోటీలను నిర్వహిచడం జరుగుతుంటే.. ఆ క్రీడా పోటీలతో మాకు సంబంధం లేదు అన్న రీతిలో మండలం లోని చాలా ప్రభుత్వ, ప్రవేటు పాఠశాల నిమ్మకు నీరెత్తినట్టు ఉండడం ఏమి సందేశం పిల్లలకు ఇస్తున్నారో తెలియని పరిస్థితి. మండల విద్యా శాఖ అధికారి, గేమ్స్ కో ఆర్డినేటర్ ఎందుకు అన్ని పాఠశాల లో చదివే విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్న లేదో.. అని తెలుసుకొనే సాహసం కూడా చెయలేదు అంటే పరిస్థితి యంత దారుణంగా ఉందో అర్థం అవుతుంది. ప్రవేటు పాఠశాల యాజమాన్యం పిల్లల మీద చదువు భారం మోపడం తప్ప వారి మానసిక, శారీరక పరంగా ముందుకు తీసుకొని పోవడం లేదు అన్నది అక్షర సత్యం. ఎంత సేపు వారి పాఠశాలకు పేరు తెచ్చుకునే పనిలో ఉన్నారే తప్ప, విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ముఖ్యం అని ఎందుకు గ్రహించలేక పోతున్నారు. మండల విద్యా శాఖ అధికారి అన్ని పాఠశాల నుండి విద్యార్థులు క్రీడల్లో పాల్గొనక పోవడంపై పర్యవేక్షణ చేశారా అంటే అదీ లేదు.. ఏదో నామ మాత్రంగా ప్రభుత్వం క్రీడా పోటీలు నిర్వహించ మన్నది మనం పోటీలు పెట్టేశాము మా పని అయిపోయింది అన్న రీతిలో జరుగుతున్నాయి. ఇలా అయితే ప్రతిభ ఉన్న విద్యార్థుల పరిస్థితి ఏమిటి అన్ని పిల్లల తల్లిదండ్రులు విమర్శలు గురిపిస్తున్నారు. మరి మన మండలం లోనే ఇలా జరుగుతుందా.. లేక అన్ని మండలాల్లో ఇదే పరిస్థితి అంటే కాదు అన్ని సమాధానం వస్తుంది. ప్రతి మండలం లో సుమారు ఉన్న పాఠశాల 90 శాతం పైగా పోటీలో పాల్గొంటారు. మరి నందలూరు మండలం పరిస్థితి ఎందుకు ఇంత దారుణంగా ఉంది అంటే.. అది నిర్వహణ అధికారులు లోపమా .. లేక ప్రవేటు పాఠశాల అదిపత్యమా అర్థం కాదు. మండల లో క్రీడలో రాణించ గల విద్యార్థులు ఉన్న వారికి పాఠశాల యాజమాన్యం మద్దతు ఇవ్వాలి. ఇపుడు జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండలం లో పూర్తిగా నామమాత్రంగా జరిపి చేతులు దులుపుకున్నారు అని అనడంలో సందేహంలేదు...

## కూటమి పాలనలో మద్యాంధ్రప్రదేశు మారిన ఏపీ

**-సంపద సృష్టించడమంటే...కల్తీ మద్యం తయారు చేయడమేనా..?**

**- వైకాపా ఎస్.టి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల మల్లికార్జున ధ్వజం**



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ప్రస్తుత ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు రాష్ట్రంలో సంపద సృష్టిస్తానని పదేపదే వాగ్దానం చేశారని, సంపద అంటే కల్తీమద్యం తయారీ చేయడమేనని వైఎస్ ఆర్సిపి ఎస్.టి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల మల్లికార్జున ప్రశ్నించారు. మొలకల చెరువు,ఇబ్రహీంపట్నంలో నకిలీ మద్యం తయారుచేసిన డంపులు భారీస్థాయిలో పట్టుబడిన విషయం తెలిసిందే. ఈ కల్తీ మద్యం తయారీపైన వైసిపి రాష్ట్ర ఎస్టీసెల్ నాయకులు ఆవుల మల్లికార్జున తీవ్రస్థాయి లో ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ అనుమతితోనే స్థానిక టిడిపి నాయకులు కల్తీ మద్యం తయారీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని గాల్లోకి వదిలేసి కల్తీతో తయారీ చేసిన ఆల్కహాల్ బాటిళ్లతో ప్రజల ప్రాణాలు తీస్తున్నారని ఆగ్రహం చెందారు. గత వైసిపి ప్రభుత్వంలో ఎక్కడో ఒకచోట మద్యం షాపులు ఉండేవని, అది కూడా సమయపాలనలోనే అమ్మకాలు జరిపేవార న్నారు. కూటమి ప్రభుత్వంలో అలా లేదని,ఒక కిలో మీటరుకి రెండు మూడు వైన్ షాపులు,పదుల సంఖ్యలో బెల్ట్ షాపులు దర్శనమిస్తున్నట్లు చెప్పారు. మారుమూల పల్లెల్లో సైతం బెల్టు షాపులు నిర్వహిస్తూ ఎప్పుడు పడితే అప్పుడు బాటిళ్లను అమ్ముతున్నట్లు తెలిపారు. రోజు కష్టపడే కూలీలు,శ్రామికులు ఉన్నచోటే లిక్కర్ బాటిళ్లు దొరుకుతుండడంతో కొని నిత్యం మద్యం మత్తులో ఉంటున్నార న్నారు. మద్యం మత్తులో ఉన్నవారు అఘాయి త్యాలకు పాల్పడి మహిళలపై హత్యాయత్నం, దాడులు,దౌర్జన్యాలు చేస్తూ రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయన్నారు. రాష్ట్రంలో కల్తీమద్యం తయారు చేసే వారిపైన ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో వైయస్సార్సీపి ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ఆవుల మల్లికార్జున హెచ్చరించారు. మొలకలచెరు వులో నకిలీ మద్యం తయారు చేసిన వారిని శిక్షించాలని,ఇందులో ప్రమేయం ఉన్న ప్రముఖులను సైతం అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## వాల్మీకులకు తీవ్ర అన్యాయం చేస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు

**- ఏపీలోని వాల్మీకులను వెంటనే ఎస్టీ జాబితాలో చేర్చాలి**

**- కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ డిమాండ్**

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** వాల్మీకి సంఘాల ఆద్వర్యంలో పట్టణం,చిత్తూరు బస్టాండు సర్కిల్,వాల్మీకి విగ్రహం వద్ద ఘనంగా నివాళి అర్పించి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా వాల్మీకి సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజా సంఘాల నాయకులతో కలిసి వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళర్పించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్.రెడ్డీ సాహెబ్ మాట్లాడుతూ వాల్మీకులు ధైర్యానికి మారుపేరు అనికొనియాడారు. ఎస్టీ జాబితాలో చేర్చితే వారికీ రిజర్వేషన్ల ద్వారా మంచి ఉద్యోగ,విద్యా అవకాశాలు లభిస్తాయని తద్వారా ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. వాల్మీకిలను ఎస్టీ జాబితాలో పునరుద్దరణ కోసం పోరాటాలు చేస్తున్న వాల్మీకులకు కాంగ్రెస్ పార్టీగా సంపూర్ణ మద్దతునిస్తామన్నారు. ఏపీలో కాకుండా మిగిలిన పక్క రాష్ట్రాలలో వాల్మీకులు ఎస్టీలుగా పరిగణింపబడుతున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్లో కూడా గత 20 సంవత్సరాలుగా వాల్మీకుల ఎస్టీ పునరుద్ధరణ కోసం ఉద్యమాలు,పోరాటాలు చేస్తున్న రాజకీయ పార్టీలు వాల్మీకి సామాజిక వర్గాన్ని ఓటు బ్యాంకుగా వాడుకున్నారే తప్ప తమ న్యాయమైన డిమాండ్లను పరిగణలోకి తీసుకోకపోవడం అత్యంత బాధాకరమన్నారు. ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వంలో తెదేపా కీలకంగా ఉందని సీఎం చంద్రబాబునాయుడు ప్రత్యేక శ్రద్ధ వహించి వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని, వాల్మీకి జయంతి రోజున ప్రభుత్వ అధికారిక సెలవు దినంగా ప్రకటించాలని అందుకు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాలలో వాల్మీకులు పలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాల్మీకి యువకులు ప్రస్తుతం విద్యపైన దృష్టి సారించారని వారి ధైర్య,సాహసాలకు రక్షణ రంగంలో అవకాశాలు కల్పిస్తే ఎంతో బాగుంటుందన్నారు. గ్రామీణా ప్రాంతాలలో వాల్మీకుల స్థితిగతులు మార్చడానికి పాలకులు చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో వాల్మీకి సంఘాల నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
బుధవారం
8 అక్టోబర్ 2025

# రామాయణం మానవాళికి ఆదర్శం

## -అదనపు ఎస్పీ వెంకటాద్రి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** రాయచోటిలోని జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు మంగళవారం నాడు ఘనంగా జరిగాయి. జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ వెంకటాద్రి ఈ కార్యక్రమంలో పాల్గొని మహర్షి వాల్మీకి చిత్ర పటానికి పుష్పమాల వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ యం. వెంకటాద్రి వాల్మీకి మహర్షి జీవితం మరియు రామాయణ మహాకావ్యం యొక్క గొప్పదనం గురించి ప్రసంగించారు. వాల్మీకి మహర్షి ప్రపంచ ప్రసిద్ధి పొందిన రామాయణ మహాకావ్యంను సంకలనం చేసి, మొట్టమొదటిసారిగా సంస్కృ తంలో శ్లోకాలను రచించిన ఆది కవి గా చిరస్థాయిగా నిలిచారన్నారు. యుగాలు మారినా చెక్కుచెదరని కుటుంబ విలువలు, ధర్మం, మానవ సంబంధాలను బోధించే ఉన్నతమైన ఆదర్శ కావ్యంగా రామాయణాన్ని వాల్మీకి మహర్షి సమాజానికి అందించారు. వేటగాడు రత్నాకరుడు, మహర్షి వాల్మీకిగా మారిన వృత్తాంతం మనిషిలో మార్పు వస్తే మహర్షి కాగలరు అని నిరూపించింది. ఈ మహనీయుని జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని జీవితంలో ధర్మబద్ధంగా, ముందుకు సాగాలి. రామాయణం స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ కుటుంబ, మానవతా విలువలను పెంపొందించుకోవాలని మరియు ధర్మబద్ధంగా జీవించాలని ఆయన సూచించారు. ఈ వేడుకలో ఆర్ఐ యం. పెద్దయ్య, కోర్ట్ మానిటరింగ్ సెల్ ఇన్స్పెక్టర్ ఏ.ఆదినారాయణ రెడ్డి, ఎస్ఐ లు, ఆర్ ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు, డిపిఓ సిబ్బంది, పోలీసు సిబ్బంది, మహిళా పోలీసులు మరియు హోంగార్డులు పాల్గొని వాల్మీకి మహర్షి చిత్రపటానికి నివాళులర్పించారు.

# పోస్ట్ ఆఫీస్‌లో మరిన్ని మెరుగైన సేవలు



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** అక్టోబర్ 7వ తేదీ నిర్వహించిన పోస్టల్ డిసిడిపి క్యాంపెన్లో భాగంగా ఈరోజు కోడూర్ పట్టణ ప్రాంతంలో వీధివీధుల ప్రతి వ్యాపార దుకాణాలకు వెళ్లి పోస్టల్ మెరుగైన సేవలను కోడూరు సబ్ పోస్ట్ మాస్టర్ శ్రీనివాసులు గారు తెలియజేయడం జరిగింది. వారు మాట్లాడుతూ పోస్ట్ ఆఫీస్ లో ఈ ఆధునిక కాలానికి అనుగుణంగా డిజిటల్ సేవలను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని వారు తెలియజేశారు. అదేవిధంగా పొదుపు పథకాలలో వడ్డీ రేట్లు పెరుగుదల ఉన్నట్లు వారు వెల్లడించారు. పోస్ట్ ఆఫీస్ కు అనుసంధానమైన ఐపిపిబి లో జి ఏ జి పాలసీ ప్రమాదం జరిగిన వెంటనే 10 లక్షల బీమాను అందించడంలో ప్రధాన స్థానంలో నిలిచిందన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కోడూరు %=.ా% పోస్ట్ మాస్టర్ గారు మాట్లాడుతూ తపాలా వ్యవస్థలో ఉండే జీవిత బీమా లకు "0" జి.ఎస్.టి నీ గత నెల 22వ తేదీ నుండి ప్రారంభం కావడం జరిగిందని తెలియజేశారు. మరింత మెరుగైన సేవలు కోసం యూపీఐ లావాదేవీల వ్యవహారంలో ఎప్పటికప్పుడు నగదు జమ కావడం లో ప్రధానంగా ఐపిబిపి మర్చంట్ కీలకపాత్ర పోషిస్తుందన్నారు. పొదుపు పథకాలలో రికరింగ్ డిపాజిట్ మరియు నేషనల్ పెన్షన్ స్కీం లలో వడ్డీ రేట్ల పెరుగుదల జరిగింది అన్నారు. అదేవిధంగా కోడూరు సబ్ పోస్ట్ ఆఫీస్ పోస్ట్మాన్ నాగ ముని గారు మాట్లాడుతూ కోడూరు పోస్ట్ ఆఫీస్ లో ఎన్నో ఏళ్ల నుండి ఆధార్ సర్వీస్ సేవలను అందిస్తున్నామని వారు గర్వంగా తెలియజేశారు. ఇలాంటి మెరుగైన సేవలను ప్రజలందరూ పొందాలని ఈ క్యాంపెయిన్ ముఖ్య ఉద్దేశంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ పోస్టల్ సిబ్బంది అందరూ పాల్గొనడం జరిగిందని తెలియజేశారు.

# పీలేరు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భారీ నిరసన



**పీలేరు, మేజర్ న్యూస్:** భారతదేశ అత్యున్నత న్యాయస్థానంలో జరిగిన సంఘటన భారత న్యాయ వ్యవస్థలో చీకటి రోజు ఈ దాడి భారత రాజ్యాంగ ఆత్మపైనే దాడి అని ప్రజాసంఘాల నాయకులు తీవ్రంగా ఖండిస్తూ పట్టణంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహానికి తుమ్మల ధరణ్ కుమార్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కళ్ళకు గంతలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ జస్టిస్ గవాయ్ గారి కుటుంబం బాబా సాహెబ్ "డాక్టర్" అంబేద్కర్ తో కలసి నడిచిన కుటుంబం నిన్నటి రోజున భారత సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా జస్టిస్ భుషణ్ రామకృష్ణ గవాయి (బి.ఆర్. గవాయి) పై దాడికి ప్రయత్నించిన లాయర్ రాకేష్ కిషోర్ పై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఇలాంటి మతోన్మాదులపై దేశద్రోహం చట్టం కింద కేసు నమోదు చేసి ఉరిశిక్ష వేయాలని ఈ ఘటన పై పూర్తి విచారణ జరిపి దీని వెనక ఎవరెవరి ఉద్దేశాలు ఉన్నాయో అన్ని బయట పెట్టాలని ఇది ఒక పథకం ప్రకారం జరిగిన దాడి అని మేము భావిస్తున్నామని ప్రపంచంలో అతిపెద్ద లిఖిత రాజ్యాంగం మనది ప్రజాస్వామ్య దేశాలలో ముందు వరుసలో ఉండేటువంటి మనదేశంలో దేశానికి దిశ నిర్దేశం చేసే సుప్రీంకోర్టు కోర్టులో ఈ దాడి ప్రపంచవ్యాప్తంగా భారతదేశ పరువు మంట కలిపింది ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాలని రాజ్యాంగాన్ని,న్యాయవ్యవస్థ గౌరవాన్ని, ప్రజాస్వామ్యాన్ని లౌకికవాదాన్ని కాపాడాలని కోరుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తూ ఈ దేశాన్ని రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి సర్వశక్తులు సంఘటితంగా పనిచేయాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు పఠాన్ మౌలా, తపాయి వెంకటేష్, పాలకుంట శ్రీనివాసులు, కిల్లా విజయ్ కుమార్ నగిరిమడుగు సుభాష్, నడిమికండ్రిగ సుధాకర్ బాబు, కామిని నరసింహులు, గండికోట వెంకటేష్,జెట్టి మల్లికార్జున,కె గటప్ప, దుబ్బా శ్రీకాంత్,వేలూరు గురునాథం, గుండ్లూరు రవీంద్ర, వేలూరు పురుషోత్తం,చరణ్, రెడ్డి కుమార్, అన్నవరం, వెంకటరమణ,రాము, హరీష్,ముష్టూరి విశ్వనాథం, వేలూరు పురుషోత్తం, పాల్గొన్నారు.

## జనసైనికుణ్ణి పరామర్శించిన జనసేన సీనియర్ నేత



**సుండుపల్లె మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా టి. సుండుపల్లి మండలం మడితాడు గ్రామపంచాయతీ మడితాడు కు చెందిన సన్నకారు రైతు షేక్ ఇర్షద్ కుమారుడు మరియు జనసేన కుటుంబ సభ్యుడు యాసిన్ ఇటీవల కొద్ది రోజుల క్రితం రాయచోటి రోడ్డుపై ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా రోడ్డు ప్రమాదానికి గురై తలకు ఎడమ వైపు కుడి కన్ను వీపు భాగంలో భుజంపై గాయా లవ్వి, కుడి కాలు బాగా ఫ్యాక్టర్ అవ్వడంతో తిరుపతి సంకల్ప ఆసుపత్రిలో వైద్యులచే కుడి కాలు అరికాలు పాదం నుంచి మోకాలు,తొడ భాగాలలో సర్జరీ చేపించుకుని డిశ్చార్జ్ అవ్విన తదనంతరం మడితాడులోని తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా రాజంపేట అసెంబ్లీ మరియు పార్లమెంట్ నియోజకవర్గం జనసేనపార్టీ నాయకులు రామ శ్రీనివాస్ స్థానిక జనసేన శ్రేణులు మరియు మిత్రబృందంతో కలిసి తన యోగక్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రామ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్డీయే కూటమి ప్రభుత్వం తరపున అన్ని రకాలుగా అండగా ఉంటామని తెలుపుతూ.. వైద్య నిపుణుల సలహా మేరకు త్వరగా కొలుకోవడానికి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కడపజిల్లా జనసేన మాజీ సోషల్ జస్టిస్ సభ్యులు షేక్ సలీమ్,కూటమి నేతలు, జనసైనికులు స్థానిక గ్రామస్థులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ని సన్మానించిన టిడిపి నాయకులు



**సిద్ధవటం మేజర్ న్యూస్ :** స్టేట్ క్లీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్గా నియమితులై ప్రమాణ స్వీకారం చేసిన పుల్లెల రమేష్ బాబు (సిద్ధవటం అబ్జర్వర్)కు మండలంలోని పలువురు నాయకులు కలిసి మంగళవారం మధ్యాహ్నం రాజంపేట పార్టీ ఆఫీస్ నందు ఘనంగా సన్మానించిన మండల టిడిపి అధ్యక్షులు శనివారం మోహన్ రెడ్డి, మండల టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ దారపునేని దశరథ రామానాయుడు గారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ పుల్లెల రమేష్ బాబు లాంటి వారి సేవలు పార్టీకి ఎంతో అవసరం అని కష్టపడే వారికి పార్టీ గుర్తిస్తుందని రమేష్ బాబు గారి డైరెక్టర్ నియామకం ఒక ఉదాహరణగా నిలుస్తుందని వారు అన్నారు. అదేవిధంగా పుల్లెల రమేష్ బాబు గారు సిద్ధవటం మండలంలో ఎంతో కష్టపడి ప్రతి కమిటీని తయారు చేసి మండలం లోని ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే విధంగా ప్రణాళిక సిద్ధం చేశారని వారు తెలియజేశారు. వారు స్టేట్ డైరెక్టర్ గా నియమితులైన రమేష్ బాబు గారిని ఆ భగవంతుడు అన్ని విధాల మంచి జరిగే విధంగా చేయాలని కోరుకున్నారు. గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ద్వారా మన మండలంలోని సిద్ధవటం కోటను, ఒంటిమిట్టలోని చెరువును అభివృద్ధి చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని వారు కోరారు. అదేవిధంగా తమ కార్పోరేషన్ ద్వారా టిడిపి నాయకులకు ప్రజలకు చేయూతగా నిలవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## వాల్మీకి జయంతి శుభాకాంక్షలు తెలిపిన గడికోట



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** రామాయణాన్ని లోకానికి పరిచయం చేసిన ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి అని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. రామాయణ మహాకావ్యాన్ని రచించడం ద్వారా సీతారాముల సద్గుణాలును, గొప్పదనాన్ని చెప్పడంతో పాటు ఆదర్శవంతమైన జీవితం, కుటుంభ విలువల నుంచి పాలనా సూత్రాల వరకు , సమాజ శ్రేయస్సుకు అవసరమైన ఎన్నో జీవన సూత్రాలను తెలియచేసిన వాల్మీకి మహర్షికి మనమందరం రుణపడి ఉన్నామన్నారు. 24 వేల శ్లోకాలతో, ఏడు కాండములతో సాగిన ఈ మహాకావ్యం ద్వారా సీతారాముల ఆదర్శాలను, రాజధర్మాన్ని, ప్రజల పట్ల పాలకుల బాధ్యతను వాల్మీకి మహర్షి ప్రపంచానికి చాటారన్నారు. వాల్మీకులకు గత జగన్ ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారి సంక్షేమానికి కృషి చేసిందని ఆయన గుర్తుచేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి వాల్మీకి మహర్షి జయంతి శుభాకాంక్షలు తెలిపారు.

సూర్య
www.suryaa.com
బుధవారం
8 అక్టోబర్ 2025

# మిట్స్ యూనివర్శిటీలో "రీసెర్చ్ ఆర్టికల్ రిట్రాక్షన్"పై అవగాహన కార్యక్రమం



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపం లోని మిట్స్ (మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) డీమ్డ్ టు బి యూనివర్శిటీ నందు రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ విభాగం వారు రీసెర్చ్ ఆర్టికల్ రిట్రాక్షన్ అంశంపై అవగాహన కార్యక్ర మాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యూని వర్సిటీ అడ్వైసర్ ఆర్ అండ్ డి డాక్టర్ ఆర్.తులసి రామ్ నాయుడు మాట్లాడుతూ పరిశోధన పత్రాల ప్రచురణలో శాస్త్రీయ నైతికత,ప్రమాణాలు మరియు పారదర్శకతకు సంబంధించిన అంశాలు ముఖ్యమన్నారు.పరిశోధన పత్రాలను సమర్పించే ముందు పాటించాల్సిన నిబంధనలు,కాపీరైట్ ఉల్లంఘనలు,ప్లాగరిజం వంటి అంశాలపై ఆయన అవగాహన కల్పించారు.ముఖ్యంగా పత్రాల ఉపసంహరణ గురించి ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలన్నారు.ఎందుకు జరుగుతుందో, దానివల్ల పరిశోధకుడి ప్రతిష్టపై ఎలాంటి ప్రభావం పడుతుందో,భవిష్యత్తులో దానిని ఎలా నివారిం చాలో వంటి అంశాలపై క్లుప్తంగా వివరిం చారు. ఉపసంహరణ అంటే శాస్త్రీయ రికార్డు నుండి ప్రచు రించబడిన పరిశోధనా వ్యాసాన్ని అధికారికంగా ఉపసంహరించుకోవడ మన్నారు.ఒక పత్రం యొక్క ఫలితాలు,డేటా లేదా ముగింపులు చెల్లనివి, అనైతి కమైనవి లేదా తప్పుదారి పట్టించేవిగా తేలినప్పుడు ఉపసంహరణ ఎంతో ముఖ్యమన్నారు. ఉపసం హరణకు సాధారణ కారణాలలో ముఖ్యంగా ఇతర రచనల నుండి వచనం,బొమ్మలు లేదా ఆలోచన లను కాపీ చేయడం,డేటా తయారీ లేదా తప్పుడు సమాచారం,నైతిక ఉల్లంఘనలు అనగా సమాచా రంతో కూడిన సమ్మతి లేకపోవడం లేదా జంతు సంక్షేమ ఉల్లంఘనలు వంటి పరిశోధన నీతి ఉల్లం ఘనలు,నకిలీ ప్రచురణ అనగా ఒకే వ్యాసం లేదా ఫలితాలను బహుళ జర్నల్స్‌లో ప్రచురించడం ,రచయిత సమస్యలు,నిజాయితీ లోపాలు వంటివి ఉంటాయని ఆయన అన్నారు.ఉపసంహరణ ప్రక్రియలో భాగంగా గుర్తింపు,దర్యాప్తు,నిర్ణయం వంటివి ముఖ్యమని ఆయన అన్నారు.అనంతరం యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ డి.ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ విద్యాసంస్థల నాణ్యత ప్రమాణాల దృష్ట్యా రీసెర్చ్ పేపర్స్ చాలా ముఖ్యమని,అధ్యా పకులువిద్యార్థులు పరిశోధనలపై దృష్టి సారించాల న్నారు.ఈ కార్యక్రమంలో అసోసియేట్ డీన్ ఆర్ అండ్‌డిడాక్టర్‌పి.శివయ్యఅధ్యాపకులు పాల్గొన్నారు.



# ఇస్రో మాజీ చైర్మన్‌ను కలిసిన అభిషేక్ పెనిగలపాటి

**నందలూరు మేజర్ న్యూస్:** అమెరికా పర్యటనలో భాగంగా వర్జీనియా రాష్ట్రానికి విచ్చేసిన భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)మాజీ చైర్మన్ మరియు ప్రస్తుతం చాణక్య విశ్వవిద్యాలయం ఛాన్సలర్ డాక్టర్ ఎస్. సోమనాథ్ ని రాజంపేటకు చెందిన మాజీ విద్యార్థి నాయకులు అభిషేక్ పెనిగలపాటి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డాక్టర్ సోమనాథ్ అమెరికా పర్యటనకు ప్రధాన ఉద్దేశ్యం విద్య, పరిశోధన సాంకేతిక రంగాలలో ఆధునిక విధానాలను అధ్య యనం చేసి, వాటిని భారతదేశంలో అమలు చేయ డం ద్వారా దేశ విద్యా ప్రమాణాలను ప్రపంచ స్థాయికి తీసుకువెళ్లాలని భావిస్తున్నారని తెలిపారు. ఆయన విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన, పరిశోధనా దృష్టి, మరియు సాంకేతిక ఆవిష్కరణల పట్ల ఆసక్తి పెంపొందించాల్సిన అవసరాన్ని కూడా ప్రస్తావిం చారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు, కళాశాలలు మరియు సాంకే తిక సంస్థల అభివృద్ధి, అంతర్జాతీయ సహకా రం, మరియు గ్లోబల్ విద్యా ప్రమాణాల సాధన దిశగా చేపట్టాల్సిన చర్యలపై ఇద్దరూ సుదీర్ఘంగా చర్చించారు. డాక్టర్ సోమనాథ్ భవిష్యత్తు తరాలు శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ప్రపంచానికి నాయ కత్వం వహించాలంటే నాణ్యమైన విద్యతో పాటు సృజనాత్మకత, పరిశోధనాత్మక దృష్టి మరియు నైతిక విలువలు కీలకమని సూచించారు.



# ఏపీ మోడల్ స్కూల్‌లో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్

## అవగాహన కార్యక్రమం నిర్వహించిన ఎంపీడీవో జయశ్రీ



**పులంపేట,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్, పులంపేటలో 'సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ వీక్ – 3' కార్యక్రమం ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో జయశ్రీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మానవవనరుల అభివృద్ధి విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు వ్యాసరచన, చిత్ర లేఖన పోటీలు నిర్వహించారు.పోటీల్లో విద్యా ర్థులు ఉత్సాహంగా పాల్గొని, జీఎస్టీ ప్రాముఖ్యత, పన్ను చెల్లింపుల అవగాహన, దేశ ఆర్థికాభివృద్ధిలో పన్నులపాత్ర వంటి అంశాలపై ఆసక్తిగా వ్యాసాలు రచించారు.చిత్రలేఖనవిభాగంలో పన్నులు, దేశాభి వృద్ధి, బాధ్యతాయుత పౌరసత్వం వంటి విలువలను ప్రతిబింబించే అందమైన చిత్రాలు గీశారు.ప్రాధ మిక అధ్యాపకులు ప్రిన్సిపల్ లీలా శ్రీహరి. మునిరత్నంనిర్వాహకులువిద్యా ర్థులను ప్రోత్సహి ంచి, ఈ కార్యక్రమం ద్వారా వారిలో సృజనాత్మకత, ఆలోచనాసామర్థ్యాలనుఅభివృద్ధి చేయాలనే లక్ష్యం తోముందడుగువెయ్యాలని సూచించారు విజేతలకు బహుమతులు అందజేసి వారిని అభినందించారు.



# రాజంపేటలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

**రాజంపేట, మేజర్‌న్యూస్ :** రాజంపేట పట్టణ కేంద్రంలోని బైపాస్ రోడ్ లో మంగళవారం వాల్మీకి మహర్షి విగ్రహం వద్ద వాల్మీకి జయంతి వేడుకలు రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ నల్లబోతుల ఈశ్వరయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాంనగర్ నుంచి రమేష్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున వాల్మీకి యువకులు వాల్మీకి చిత్రపటంతో డప్పు వాయి ద్యాల మధ్య చిత్రపటాన్ని ఊరేగిస్తూ వాల్మీకి విగ్రహం వరకు చేరుకున్నారు.అనంతరం మహర్షి వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.పూజ అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, బోయపాలెంలో వాల్మీకులు ఏర్పాటు చేసిన అల్పాహారాన్ని భక్తులకు అంద జేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ముందుగా వాల్మీకులు ఇటీవల వైఎస్ఆర్పిపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిలింగ్ మెంబర్గా ఎన్నికైనటువంటి పోలా శ్రీనివాస్ రెడ్డిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పోలా శ్రీనివాసరెడ్డిమాట్లాడుతూ ధర్మాన్ని ఎలా రక్షించాలో వాల్మీకి మహర్షి తన రామాయణం ద్వారా ప్రజలకు అందించారన్నారు.శ్రీరాముడి వాల్మీకి రామా యణమే ప్రధాన ప్రమాణముగా సర్వత్ర అంగీ కరింప పడుతుందని, సీతారాముల సద్గుణాలను గొప్పతనాన్ని చెప్పడంతో పాటు సమాజ శ్రే యస్సుకు అవసరమైన ఎన్నో జీవన సూత్రాలు తెలియజేసిన వాల్మీకి మహర్షికి మనమందరం రుణపడిఉన్నామన్నారు.ఈకార్యక్రమంలో నల్ల బోతుల శంకరయ్య, మండ్ల శ్రీహరి,నాగ గణేష్, నాగరాజా, నరసింహ, వినోద్,రాంనగర్ రమేష్, సాయి, వంశీ, నాని, ధర్మన్న, ఆదినారా యణ, వెంకటేష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# సూపర్ జీఎస్టీపై అవగాహన కోసం వ్యాస, చిత్రలేఖన పోటీలు



**పుల్లంపేట,మేజర్ న్యూస్ :** పుల్లంపేటబి.పి. శేషయ్య సంస్మృత హైస్కూల్లో 'సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్' కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల మధ్య వ్యాస రచన మరియు చిత్రలేఖన పోటీలను నిర్వహిం చారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులలో సూపర్ జీఎస్టీ (గుడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్)పై అవగాహనను పెంచడమే లక్ష్యం. పాఠశాల యాజమాన్యం ఈ విషయంలో తెలియజేస్తూ, "విద్యా ర్థుల సామర్థ్యాన్ని గుర్తించడంలో ఇలాంటి ప్రభుత్వ కార్యక్రమాలు ఎంతో తోడ్పడతాయి. ఇవి విద్యా ర్థులకు ప్రభుత్వ విధానాలు, సమా జంలో జరుగుతున్న పరి ణామాలు తెలుసుకోవడానికి అనువైన వేదికను ఏర్పాటు చేస్తాయి" అని అభిప్రాయ పడ్డారు.పోటీలలో, ఎస్. సాజియా చిత్రలేఖనంలో మొదటి బహుమతిని, ఆర్. నటేష్ వ్యాస రచనలో మొదటి బహుమతిని సాధించి గణనీయమైన ప్రతిభను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ వరదారెడ్డి తదితర అధ్యాపకులు కూడా సక్రియంగా పాల్గొన్నారు.



# మురికి నీటి సమస్యను పరిష్కరించండి

**రాయచోటి రూరల్, మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డులో డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడంతో రోడ్డుపై మురికి నీరు పారుతుందని దీంతో ప్రజలు అవస్థలు పడుతున్నారని ఒకటవ వార్డ్ ప్రజలు వాపోతున్నారు. మురికి నీరు రోడ్డుపైన నిలువ ఉండడంతో ఆ వీధిలో ఉండే ప్రజలు ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు. రోజుల తరబడి మురికి నీరు నిలిచి ఉండడంతో దోమలకు ఆవాసంగా మారుతుంది. దీంతో ఏం రోగాలు వస్తాయని వీధిలోని ప్రజలు ఉనికిపోతున్నారు. దోమలు, ఈగలుతో సీజన్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉన్న మున్సిపల్ అధికారులు ఎందుకు స్పందించడం లేదు అంటూ ఒకటో వార్డు ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ అధికారుల దృష్టికి పలుమార్లు ఈ సమస్యను తీసుకువెళ్లిన స్పందన లేదన్నారు. పన్నులుచెల్లిస్తున్నాం కనీస మౌలిక వసతులు కల్పించండి అని ఒకటో వార్డు ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేసుకుంటున్నామన్నారు.



# రామాయణాన్ని రచించిన వాల్మీకి మహర్షి జీవితం ఆదర్శనీయం

– జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ – ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** వాల్మీకి మహర్షి జీవితం ఆదర్శనీయమని, వారి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం స్థానిక రాయచోటిలోని కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహర్షి వాల్మీకి జయంతి ని ప్రతి జిల్లాలో నిర్వహించే విధంగా ఆదేశాలు జారీ చేశారని ఇందులో భాగంగా ఈ రోజున మహర్షి వాల్మీకి జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. హిందూ ఇతిహాస గ్రంథమైన రామాయణాన్ని 24 వేల శ్లోకాలతో మహర్షి వాల్మీకి రచించాడని తెలిపారు.ప్రతిఒకశ్లోకంలో ఒక సందేశాన్ని తెలియ జేసే విధంగా ఉంటుందని, దీనిని ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు తెలియజేసే విధంగా చూడాలని అన్నారు.ఒక మనిషి ఏ విధంగా జీవించాలో రామాయణం మనకు తెలుపుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. వాల్మీకి జీవితాన్ని మనం స్ఫూర్తిగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడిచి మన జీవిత లక్ష్యాలను ఉన్నతంగా తీర్చి దిద్దుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుక బడిన తరగతులసంక్షేమఅధికారి సురేష్ కుమార్, సోషల్ వెల్ఫేర్ అధికారి దామోదర్ రెడ్డి, స్టేట్ వాల్మీకి డైరెక్టర్ మండెం ప్రభాకర్, వాల్మీకి జిల్లా అధ్యక్షుడు యోగానంద , మదనపల్లి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శ్యామలమ్మ,జిల్లా వార్డెన్ అధ్యక్షుడు మనోహర్ రెడ్డి,వాల్మీకికులసంఘ పెద్దలు తదితరులు పాల్గొని మహర్షి వాల్మీకి కి ఘన నివాళులు అర్పించారు.

# ఎస్‌జిఎఫ్ మండల మీట్ క్రీడా పోటీలలో సత్తా చాటిన శ్రీ సాయి హై స్కూల్ విద్యార్థులు



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** భాకరాపేట సమీపం లోని 11 వ బెటాలియన్‌లో జరిగిన ఎస్ జి ఎఫ్ మండలమీట్ క్రీడాఎంపికలలో సిద్దవటం బ్రాహ్మణ వీధిలోని శ్రీసాయి హై స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు కబడ్డీ,వాలీబాల్ మరియు ఖో ఖో ఆటలతో ఉత్తమ ప్రతిభ కనబరిచి డివిజన్ స్థాయికి ఎంపికయ్యారు.అండర్ 17 కబడ్డీ పోటీలలో పదవ తరగతి చదువుచున్న రాంచరణ్, సాయి యశ్వంత్ ఎంపికయ్యారు. అండర్ 14 విభాగంలో కబడ్డీ నందు తొమ్మిదవ తరగతి చదువుచున్న మనోజ్ , యశ్వంత్ రెడ్డి , ఎనిమిదవ తరగతి చదువుతున్న షేక్ సమీర్ ఎంపికయ్యారు. అండర్ 17 విభాగంలో వాలీబాల్ నందు 10వ తరగతికిచెందిన గణేష్,మౌలాలి,సాయియశ్వంత్, రాంచరణ్ ఎంపికయ్యారు,ఖోఖోబాలురవిభాగంలో కేశవ కుమార్, అయూబ్, చెన్న కేశవ రెడ్డి, మోహన్, ప్రణయ్ కేశవ రెడ్డి, భువనేశ్వర్ రెడ్డి, బాలికల విభాగంలో పల్లవి,సహస్ర,సాయికీర్తన, హిమ వందన, సువర్ణ, స్వప్న,వైష్ణవి,శాన్వి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వివిధ పోటీలలో సత్తా చాటి విజయకేతనం ఎగురవేసినవిద్యార్థినీ,విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్‌పోలువెంకటసుబ్బయ్య, ప్రిన్సిపల్ రేవతి దేవి, పాఠశాల ఇంచార్జ్ రాజేష్ అభినందించారు.

# విద్యారంగంలో విశేష సేవలకుగాను ఈశ్వరయ్యకు దక్కిన గౌరవం

– డాక్టరేట్ ప్రదానం చేసిన భారత్ యూనివర్సిటీ





**కురబలకోట,మేజర్‌న్యూస్ :** కురబలకోట మండలం,తెట్టు పంచాయతీ,ఎనుములవారిల్లెకు చెందిన బి.ఈశ్వరయ్యకు జాతీయ స్థాయిలో న్యూఢిల్లీలోని భారత్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ఆవార్డుతో ఘనంగా సత్కరించింది.ఇతను ప్రముఖ తత్వవేత్త జిడ్డు కృష్ణమూర్తి స్థాపించిన రిషివ్యాలీ స్కూల్లో విద్యను అభ్యసించారు.అనంతరం మదనపల్లె బీటీ కళాశాలలో డిగ్రీలో గోల్డ్ మెడల్ గా నిలిచారు. ఎంఏ,బీఈడీ పూర్తిచేసి రిషివ్యాలీ రివర్ స్కూల్లో టీచరు,హెడ్మాస్టరుగా విధులు నిర్వహించారు. తదనంతరం నాంది పౌండేషన్ హైదరాబాదులో ఎడ్యుకేషనల్ రీసోర్సు పర్సన్ మేనేజరుగా,హార్వర్డ్ బిజినెస్ స్కూల్లో న్యూఢిల్లీలోని మధుర కేంద్రంగా జాతీయ స్థాయిలో ప్రిన్సిపాల్,డైరెక్టరుగా పని చేశారు.అదేవిధంగా న్యూఢిల్లిలోని రాజీవ్ గాంధీ పౌండేషన్లో సౌత్ ఇండియా హెడ్‌గా పదేళ్ల పాటు పనిచేశారు.అంతేగాకుండా ఎన్సీఈఆర్టీలో రీసోర్సుపర్సనుగా ఏడేళ్లుగా కొనసాగుతున్నారు. విద్యారంగంలో ఇతని సేవలను గుర్తించి గత ప్రభుత్వం ఇతనికి రాష్ట్రస్థాయిలో విద్యా సంస్కరణల కమిటీ సభ్యుడిగా,రాష్ట్ర స్కూల్ ఎడ్యుకేషన్ రీపార్మ్స్ కమిటీలో రెగులేటరీ,మానిటరింగ్ కమిషన్ కమిటీ సభ్యుడిగా స్థానం కల్పించింది.అప్పట్లో ఎల్.కెజీ నుండి పీజీ వరకు చదువుసంధ్యలు ఎలా ఉండాలన్న దానిపై ఈ కమిటీ గత ప్రభుత్వానికి నివేదిక సమర్పణలో కీలకంగా వ్యవహరించారు. తత్ఫలితంగా పాఠశాలల్లో నాడు-నేడు, నూతన సిలబస్,మధ్యాహ్న భోజనంలో మార్పులు, ఇద్దరు ఎంఈఓలు లాంటి విధి విధానాలు అమలు కావడానికి వీరి నివేదికే ఆధారంగా నిలిచింది. రాష్ట్రంలోని అన్ని డైట్ కళాశాలలు తిరిగి పరిశీలించారు.విద్యా రంగంలో ఇతని సేవలకుగాను నీతి ఆయోగ్ పర్యవేక్షణలో నడిచే న్యూఢిల్లీలోని భారత్ వర్చువల్ యూనివర్సిటీ డీన్ ప్రొఫెసర్లు - 2025 సంవత్సరానికి ఇతన్ని గౌరవ డాక్టరేట్ ఆవార్డుతో ఘనంగా సత్కరించారు.ఈ గౌరవ డాక్టరేట్ అవార్డు విద్యా వ్యవస్థ గొప్పతనమని ఈశ్వరయ్య తెలిపారు.పేదరికాన్ని జయించడానికి చదువుకు మించిన ఆయుధం లేదన్నారు.ప్రస్తుతం ఆయన విశ్వం విశ్వం గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్‌కి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరుగా సేవలందిస్తున్నారు.

# వాల్మీకి మహాసేన ఆధ్వర్యంలో ఘనంగా వాల్మీకి జయంతి

– ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా – సాదర స్వాగతం పలికిన ముత్తరాశి హరికృష్ణ

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** వాల్మీకి మహాసేన ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.మంగళవారం మదనపల్లి పట్టణం రాగిమాను సర్కిల్ వద్ద జరిగిన ఈ వేడుకలకు ఎమ్మెల్యే షాజహాన్ బాషా ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముందుగా ఆయనకు వాల్మీకి మహాసేన స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ముత్తరాశి హరికృష్ణ ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీరాముడి జీవితాన్ని రామాయణం రూపంలో రచించిన మహనీయుడు వాల్మీకి అన్నారు.ఆ మహానుభావుడు వాల్మీకి కులంలో జన్మించడం ఆ వంశానికే గర్వకారణమన్నారు. వాల్మీకి మహర్షి ఆశయాలకు అనుగుణంగా నడుచుకుందామని పిలుపునిచ్చారు.వాల్మీకుల వెనుకబాటుతనాన్ని గుర్తించి వారి అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.వారి చిరకాల ఆకాంక్ష అయిన వాల్మీకుల ఎస్టీ జాబితా పునరుద్ధరణకు సహకారం అందిస్తానని,వారి సమస్యలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనంతరం ముత్తరాశి హరికృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా వాల్మీకుల తలరాతలు మారలేదన్నారు.వాల్మీకుల చరిత్ర గొప్ప ఉన్నప్పటికీ అన్నిరంగాలలో అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం,రాష్ట్రంలోని పోవటం ప్రభుత్వం వాల్మీకుల న్యాయపరమైన సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా



వాల్మీకి మహాసేన వాల్మీకుల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.నవీన్ చౌదరి, రాగినేని రఘుపతి నాయుడు,బాలమాలి శేఖర్, మాజీ కౌన్సిలర్లు ఎర్రబాబు, లక్ష్మీదేవి,జిల్లా అధ్యక్షులు డాక్టర్ సుధాకర్, రాజన్న, శ్రీనివాసులు, పొదల శివ,నరహరి,పొదల కన్నా ,రాగిమాకుల పల్లి శీనా,విజయ్ కుమార్,బొగ్గిటీ కృష్ణమూర్తి, రామయ్య,సరస్వతి,వంశీ,శాంతమ్మ శోభా,సింధు పెద్దఎత్తున వాల్మీకి కులభాంధవులు పాల్గొన్నారు.

# సబ్ కలెక్టర్ భావన ఆకస్మిక తనిఖీ



**పుల్లంపేట,మేజర్‌న్యూస్ :** పుల్లంపేట మండలం అప్పయ్యరాజుపేట గ్రామంలో జరిగే రీ సర్వేలో భాగంగా సబ్ కలెక్టర్ భావన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా, అధికారులతో మాట్లాడిన వారు, సర్వే పనులు క్రమబద్ధంగా నిర్వహించాలని, ఎటువంటి తప్పిదాలు దొరలకుండా భూ సరిహద్దులను స్పష్టంగా గుర్తించాలని తాహసీల్దార్ పుల్లారెడ్డికి సూచించారు. సౌరశక్తి ప్రాజెక్టు భూ సర్వే పరిశీలన : సబ్ కలెక్టర్ అనంతయ్యగారిపల్లిలో ప్రతిపాదించబడిన సోలార్ పవర్ ప్రాజెక్టు స్థలాన్ని పరిశీలించారు. ప్రాజెక్టు సామర్థ్యం, అమలు సాంకేతికాలు స్థానం యొక్క సౌకర్యం గురించి అధికారులనుండివివరాలుతెలుసుకున్నారు.ప్రాంతం యొక్క శక్తి అవసరాలను గమనించి, ఈ ప్రాజెక్టుకు సంబంధించిన భూ సర్వే పనులను త్వరితగతిని పూరి చేయాలనిఅధికారులకు నిర్దేశించారు.కార్యక్రమంలో తాహసీల్దార్ పు ల్లారెడ్డి, మండలరెవెన్యూ ఇన్స్పెక్టర్‌రాజశేఖర్,వీఆర్వోలుసర్వేయర్లు పాల్గొన్నారు.



# జిల్లా కలెక్టర్‌ని కలిసిన రాజంపేట ఏఎస్‌పి



**రాజంపేట, మేజర్‌న్యూస్ :** రాయచోటిలో అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ను ఆయన కార్యాలయంలో రాజంపేట ఏ ఎస్ పి మనోజ్ రామనాథ హెగ్డే మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు మొక్క అందజేశారు. రాజంపేటలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని, రోడ్డుప్రమాదాలనివారణకు కృషి చేయాలని కలెక్టర్ ఆయనకు సూచి ంచారు. నిరంతరంపట్టణంలోనిఘాఉంచిదొంగతనాలుజరగకుండా చూడాలని, మైనర్ పిల్లలువాహనాలునడిపితేవాళ్లతల్లిదండ్రులకు స్టేషన్ కు పిలిపించి కౌన్సి లింగ్ ఇయ్యాలనిఅలాగే,డ్రోన్‌ద్వారా ఎప్పటికప్పుడు నిఘా పెంచాలని ఆదేశించారు.

# ఘనంగా వాల్మీకి జయంతి ఉత్సవాలు

**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్** ఆదికవి, రామాయణ మహా కావ్యాన్ని లిఖించిన జ్ఞాననిధి వాల్మీకి మహర్షి జయంతి ఉత్సవాలు మంగళవారం నాడు రాఖీలు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి ఉత్సవాలు శ్రీ వాల్మీకి సంఘం అధ్యక్షులు మండ్ల భక్తవత్సలం మరియు సభ్యులు అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు రాష్ట్ర టీడీపీ కార్య నిర్వాహక కార్యదర్శి, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా బస్టాండ్ రోడ్డులో వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాల వేసి జయంతిశుభాకాంక్షలుతెలియజేసారు.ఈసందర్భంగా ప్రసాద్ బాబుకి శాలువకప్పిసన్మానంచేశారు.కార్యక్రమంలోప్రధానకార్యదర్శి బండపల్లి మల్లికార్జున, ఉపాధ్యక్షులు,మండ్లమన్మోహన్,మండ్లసతీష్, ఆవులపార్థసారధి, డాల్ సునీల్, బండపల్లిసాయిప్రతాప్,భోగ్యంనాగేంద్ర,మండ్లరుపేష్, బేల్దారీరమణ, శ్రావణ్, సుధా, రామయ్య,ఆటో మధు, శశిధర్, ప్రణీత్, రెడ్డి బాబు, పాల్గొన్నారు.



## ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

– హాజరైన వైసిపి మండల కన్వీనర్ ప్రదీప్ రెడ్డి



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** పట్టణంలోని దిగువ బస్టాండ్ నందు మంగళవారం ఆదికవి శ్రీవాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వైసిపి మండల కన్వీనర్ ప్రదీప్ రెడ్డి వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగావైసీపీ మండల కన్వీనర్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ పరిపాలనలోప్రపంచానికిమార్గంచూపినశ్రీరామునిజీవితచరిత్రను రామాయణం రూపంలో రచించిన వాల్మీకి మహర్షి కారణజన్ముడని కొనియాడారు. ఇతిహాసాలలో రామాయణం ఒక ప్రసిద్ధిగాంచిన గ్రంథంగా మన పూర్వీకులు తెలియశారన్నారు. ఆ మహనీయుడువాల్మీకిమహర్షి అడుగుజాడల్లో నడుద్దా మని ప్రదీప్‌రెడ్డి పిలుపునిచ్చారు. మద్దేపల్లి వెంకటరమణ (ఎంఎస్) ఆధ్వర్యంలో వాల్మీకికుటుంబసభ్యులతోకలిసిఅన్నదానకార్యక్రమం నిర్వహించారు.

## దాత సహకారంతో రాచపల్లి కావేజీకి తాత్కాలిక మరమ్మత్తులు



**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** సుండుపల్లి మండలం పెద్దినేని కాల్వ మాచిరెడ్డి గారి పల్లి గ్రామపంచాయతీ సరిహద్దుల్లో ఉన్న రాచపల్లి కావేజి కి గత కొంతకాలంగా కురిసిన భారీ వర్షాలకు పింఛ ప్రాజెక్టుకు వరదనీరు పోటెత్తడంతో గేట్లు ద్వారా నీరు విడుదల వలన రాచపల్లి చిన్నబిడికి సరిహద్దు ప్రాంతాల్లో ఉన్న కావేజీపైనున్న మట్టి కొట్టుకోపోవడంతో అధికారులు కానీ, సంబంధిత నాయకులు గానీ పట్టించుకోకపోవడంతో శ్రీరామ శ్రీ వెంకటేశ గుడి చైర్మన్ దేరేంగుల సిద్దులయ్య ఆర్థిక సహకారంతో మా చిరెడ్డి గారి పల్లి గ్రామపంచాయతీ ప్రజల ఆధ్వర్యంలో మంగళవారం తాత్కాలిక మరమ్మత్తులు చేయించారు. ఈ మరమ్మత్తుల కార్యక్రమంలో రెడ్డి నాయక్, జై రామ్ నాయక్, సుంకర వెంకటరమణ, కటారు బాలాజీ, ఎల్లయ్య, రామ్మోహన్,రవి,లక్ష్మ నాయక్, ఆనంద్ నాయక్ నాగార్జున, గోపాల్ నాయక్ (రిటైర్డ్ ఎస్బిఐ ఉద్యోగి), మల్లికార్జున ఎల్ రవి,మధు తదితరులు పాల్గొన్నారు

## బ్యాడ్మింటన్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన హారిక




**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** మైదుకూరు నిర్వహించిన అండర్–19 జిల్లా స్థాయి ఎస్ జి ఎఫ్ బాల్ బ్యాడ్మింటన్ ఎంపిక పోటీలలో పుల్లంపేట మండలం, జడ్పీహెచ్ఎస్ కొత్తపేట పాఠశాల 10వ తరగతి విద్యార్థిని బి. హారిక విజయం సాధించి, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనది. తూర్పు గోదావరి జిల్లాలో జరగనున్న రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీలలో హారిక ప్రతినిధిగా పాల్గొననున్నది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అలీ అగ్బర్, పి.డి. సాయిరాం, డా. బాలశేఖర్ తదితరులు అభినందనలు తెలియజేస్తూ రాష్ట్రస్థాయి పోటీలలో కూడా విజయం సాధించాలని కోరుకున్నారు

## కారు బైకు ఢీకొన్న ఘటనలో ఇద్దరికీ గాయాలు

**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు మండలంలోని అనంతరాజుపేట పంచాయతీపరిధిలోని కట్ట పుట్టాలమ్మగుడి సమీపంలో సోమవారం రాత్రి సమయంలో బైక్ కారు ఢీకొన్న ఘటనలో శంకర, వెంకటరమణ అనే ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. తిరుపతి వైపు వెళ్తున్న కారు, రాజంపేట వైపు వస్తున్న బైక్ ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు. స్థానికులు వెంటనే స్పందించి అంబులెన్స్ ద్వారా గాయపడిన వారిని 108 వాహనంలో కోడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం వారిని మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తరలించారు.

## జిఎస్టి,ఆర్థిక అంశాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి

– కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి సూచన – శ్రీ శారద పాఠశాలో అవగాహన కార్యక్రమం




**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** విద్యార్థులు జిఎస్టి,ఆర్థిక అంశాలపై అవగాహన పెంచుకోవాలని,కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి సూచించారు. మంగళవారం పంచాయతీ పరిధిలోని శ్రీ శారద పాఠశాల నందు ప్రిన్సిపల్ రాయుడు ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా విద్యార్థులతో ఆయన కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండే చదువుతోపాటు అన్నివిషయాల పట్ల సమగ్ర అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రస్తుతం ఆర్థికంగా చాలా విషయాలు ముడిపడి ఉన్నాయన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ తీసుకొచ్చిందని,జీఎస్టీ 2.0లో భాగంగా విద్యార్థులకు అవసరమైన స్టేషనరీ,విద్యా సామాగ్రిపైన చాలావరకు జీఎస్టీని తగ్గించిందని, దీనిని విద్యార్థులు గమనించాలన్నారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని,నిర్దిష్టమైన ప్రణాళికతో లక్ష్యాలను చేరుకోవాలన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ రాయుడు మాట్లాడుతూ విద్యార్థులకు జీఎస్టీ అంశాలను తెలియజేసేందుకు సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులకు అమూల్యమైన సలహాలిచ్చిన కురవంక సర్పంచ్ చలపతికి కృతజ్ఞతలు తెలియ జేస్తున్నామన్నారు. ఇందులోభాగంగా జిఎస్టిపై నిర్వహించిన పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యా ర్థులకు బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం సర్పంచ్ చలపతిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పటాసు దుకాణం దారులు తగ్గు జాగ్రత్తలు పాటించాలి

తహసిల్దార్ అమరేశ్వరి



**నందలూరు మేజర్‌న్యూస్:** నందలూరు మండలంలో రానున్న దీపావళి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసే పటాసు దుకాణం ల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలి అని దుకాణాలు పెట్టే వారికి సూచనలు జారీ చేశారు. స్థల పరిశీలన విషయంలో రెవిన్యూ సిబ్బంది ఇచ్చే సలహాలు తీసుకొని ముందుకు పోవాలని అన్నారు. ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని, దుకాణాల వద్ద మంటల వచ్చే వస్తువులు ఉంచకుండా చూసుకోవాలని ఆమె తెలియజేశారు. పటాసు దుకాణాలు అనుమతులు పొందిన తప్పని సరిగా జాగ్రత్తలు తీసుకోవాలి. అలా కాకుండా ఉంటే వారి అనుమతులు రద్దు చేయడం జరుగుతుంది అని తహసిల్దార్ తెలియజేశారు.

## వాల్మీకి మహర్షి స్ఫూర్తితో వాల్మీకులు ప్రగతిపథంలో నడవాలి

– రాష్ట్ర వాల్మీకి నాయకులు,టిడిపి నేత సుకుమార్ బాబు ఆకాంక్ష – కన్నుల పండుగలా వాల్మీకి మహర్షి జయంతి



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** రామాయణాన్ని రచించిన వాల్మీకి మహర్షి జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని వాల్మీకి/బోయలు అన్నిరంగాల్లో అద్భుత ప్రగతి సాధించాలని రాష్ట్ర వాల్మీకి నాయకులు,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుకుమార్ బాబు ఆకాంక్షించారు. మంగళవారం పుంగనూరు పట్టణం,ముడియప్ప సర్కిల్ వద్ద వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను కన్నులు పండుగలా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పుంగనూరు పట్టణ సిఐ కే.సుబ్బారాయుడు ముఖ్యఅతిథిగా హాజరుకాగా సుకుమార్ బాబు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సుకుమార్ బాబు మాట్లాడుతూ వాల్మీకి మహర్షి పుట్టలో నుండి జన్మించాడని,అనంతరం అటవీ ప్రాంతంలో పెరిగి ధైర్యసాహసాలకు ప్రతీకగా నిలిచారన్నారు. సీతాదేవికి తన ఆశ్రమంలో ఆశ్రయం కల్పించి వాల్మీకి రామాయణానికి నాంది పలికారన్నారు. సీతాదేవి లవకుశలకు వాల్మీకి ఆశ్రమంలో జన్మనిచ్చిందని,దీంతో వాల్మీకి రామాయణానికి సార్థకత చేకూరిందన్నారు. ప్రస్తుతం వాల్మీకులు కొంత వెనుకబడి ఉన్నారని, కూటమి ప్రభుత్వం వాల్మీకుల శ్రేయస్సు కృషి చేస్తోందన్నారు. వాల్మీకుల సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. గతంలో పుంగనూరు పట్టణంలో రోడ్డు విస్తరణలో భాగంగా గోకుల్ సర్కిల్లో ఉన్నటువంటి వాల్మీకి మహర్షి, జ్యోతిరావు పూలే విగ్రహాలను దెబ్బతినకుండా కాపాడి,రోడ్డు విస్తరణ పూర్తయిన తర్వాత అక్కడే ప్రతిష్టించడం జరిగిందని ఆయన గుర్తుచేశారు. అనంతరంసిఐసుబ్బరాయుడుమాట్లాడుతూ వాల్మీకి జయంతి వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. సంపూర్ణ మేధావి అయిన వాల్మీకి మహర్షి నేర్పిన సన్మార్గంలో అందరూ పయనించాలని పిలుపునిచ్చారు. వాల్మీకి జయంతి వేడుకలను విశ్రాంత డిఎస్పి అయిన సుకుమార్ బాబు ఆధ్వర్యంలో వైభవంగా జరిగాయని కొనియాడారు. అనంతరం ప్రజలకు పెద్దఎత్తున అన్నవితరణ కార్యక్రమంనిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు సి.వి.రెడ్డి, మాధవరెడ్డి, ఏఎంసి చైర్మన్ సెమిపతి యాదవ్, జనసేన చిన్న రాయల్,నరేష్,బిజెపి జగదీష్ రాజు మరియు ప్రగతి తదాథ సేవా సంస్థ ట్రెజరర్ కే.సులోచన, వాల్మీకి నాయకులు అద్దాల నాగరాజ, రాజశేఖర్, డాక్టర్ పి.శివ మరియు మాలమ హానాడు స్టేట్ సెక్రెటరీ అశోక్,ఎమ్మార్పీఎస్ జిల్లా సెక్రెటరీ నరసింహులు,సుమిత్ర రమణ,విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు బాబు,భరత్,భూషణ్ పాల్గొన్నారు.



## సుప్రీం న్యాయమూర్తిపై న్యాయవాది దాడి దురదృష్టకరం

– ఖండించిన బీవైఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పునీత్



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** భారత సర్వోన్నత ?న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ బి.ఆర్.గవాయ్‌పై ఒక న్యాయవాది కోర్టులోనే దాడికి యత్నించిన అమానుష ఘటనకు వ్యతిరేకంగా బహుజన యువసేన (బీవైఎస్) మదనపల్లె శాఖ మంగళవారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహిం చింది. ఇందులో భాగంగా పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ నందు బహుజన యువసేన నాయకులు ముందుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం న్యాయమూర్తిపై జరిగిన ఈ దాడిని ఖండిస్తూ నిరసన తెలిపారు. సభ్యులు తమ నోటికి నల్ల బ్యాండ్‌లు కట్టుకుని నిశ్శబ్దంగా నిరసనలో పాల్గొన్నారు. ఈ దాడిని న్యాయవ్యవస్థపై జరిగిన దాడిగా పేర్కొన్నారు.?ఈ సందర్భంగా బహుజన యువసేన అధ్యక్షులు పునీత్ కుమార్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై ఒక న్యాయవాది దాడికి పాల్పడటం భారత న్యాయవ్యవస్థ చరిత్రలోనే అత్యంత హేయమైన చర్య. న్యాయస్థానం పవిత్రతను,గౌరవాన్ని దెబ్బతీసే విధంగా జరిగిన ఈ దాడిని బహుజన యువసేన తీవ్రంగాఖండిస్తోందన్నారు. ఇది ఒక న్యాయమూర్తిపై జరిగిన దాడి మాత్రమే కాదు,భారత రాజ్యాంగంపై,న్యాయంపై నమ్మకం ఉంచిన ప్రజలందరిపైజరిగినదాడిఅన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యున్నత స్థానంలో ఉన్న న్యాయ స్థానంపై ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడటం అంటే రాజ్యాంగాన్ని అగౌరవపర చడమేనన్నారు. అటు వంటి న్యాయవాదిపైకఠినచర్యలుతీసుకోవాలని, న్యాయ వ్యవస్థ గౌరవాన్ని, స్వతంత్రతను కాపాడా లని డిమాండ్ చేస్తున్నామన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలుజరగకుండా న్యాయస్థానాల భద్రతను పటిష్టం చేయాలని డిమాండ్ చేస్తున్నా మని పునీత్ అన్నారు. ఈ కార్యక్రమంలో బీవైఎస్ నాయకులు జిలాని బాషా, హరికృష్ణ, వినయ్ ,లోకేష్,శశి కుమార్,సాయికిరణ్, త్రిలోక్,సంతోష్, జగదీష్, బాల కృష్ణ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ఎస్‌జిఎఫ్ఐ క్రీడా పోటీలు



**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన సుండుపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆటస్థలం లో రెండు రోజులు నిర్వహించిన ఎస్ జి ఎఫ్ఐ మండలస్థాయి టోర్నమెంట్, సెలక్షన్స్ విజయవంతంగా ముగిశాయి. బాడ్మింటన్ అండర్ 17,14 బాలురు, బాలికల విభాగాలలో సుండుపల్లె ఉన్నత పాఠశాల విద్యార్థులు విన్నర్స్ కాగా, జి కె రాచపల్లె ఉన్నత పాఠశాల విద్యార్థులు అండర్17బాలురు, బాలికల విభాగంలో రన్నర్స్‌గా నిలిచారు. కబడ్డీ అండర్ 17,14 బాలుర విభాగంలో సుండుపల్లె విన్నర్స్, జికె రాచపల్లె విద్యార్థులు రన్నర్స్‌గా నిలిచారు. కబడ్డీ బాలికల విభాగంలో అండర్ 17లో జి కె రాచపల్లె విద్యార్థులు విన్నర్స్, సుండుపల్లె విద్యార్థులు రన్నర్స్‌గా ఎంపికయ్యారు.కబడ్డీ అండర్ 14లో విన్నర్స్‌గా జికెరాచపల్లె,రన్నర్స్‌గా తిమ్మసముద్రం విద్యార్థులు నిలిచారు. వాలీబాల్ అండర్ 17 లో విన్నర్స్ మడితాడు ఉర్దూ విద్యార్థులు, రన్నర్స్ తిమ్మసముద్రం తెలుగు విద్యార్థులు, అండర్ 14లో విన్నర్స్ సుండుపల్లె బాలురు,రన్నర్స్‌గా తిమ్మసముద్రం తెలుగు విద్యార్థులు నిలిచారు. యోగ, చెస్ తో పాటు అథ్లెటిక్స్‌లో లాంగ్ జంప్, షాట్ పుట్, డిస్కస్‌త్రో,పరుగు పందెం పోటీలు నిర్వహించారు. మండల స్థాయి ఎస్‌జిఎఫ్ఐ టోర్నమెంట్, సెలెక్షన్లలో సుండుపల్లె ఉన్నత పాఠశాల, జి కె రాచపల్లె, మడితాడు ఉర్దూ, తిమ్మసముద్రం, గుంతరాచపల్లె ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను రాజంపేట డివిజన్ స్థాయికి ఎంపిక చేసినట్లు సుండుపల్లె ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు షాఖీరా బేగం, ఎస్‌జిఎఫ్ఐ మండల కోఆర్డినేటర్, పిడిరాధారాణిలు తెలిపారు. పోటీలలోవ్యాయామఉపాధ్యాయులు రామచంద్ర నాయక్, ఆంజనేయులు, మడితాడు, జి కె రాచపల్లే, గుంతరాచపల్లె ఉపాధ్యాయులు ఆరిపుల్ల, వెంకటేశ్వర రెడ్డి విజయకుమార్ నాయక్, శ్రీరాములు నాయక్, రామాంజనేయులు రెడ్డి, పాల్గొన్నారు.

# సిజెఐపై దాడిని వ్యతిరేకిస్తూ న్యాయవాదుల నిరసన

**రాయచోటి టౌన్, మేజర్ న్యూస్:** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్ పై సోమవారం దాడికి ప్రయత్నించిన న్యాయవాది రాకేష్ కిషోర్ చర్యలకు నిరసనగా రాయచోటి న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి కోర్టు మెయిన్ గేటు వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా రాయచోటి బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ధనుంజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి పి. రెడ్డి భాషా మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఉన్న వ్యవస్థలన్ని రాజ్యాంగబద్ధంగా నడవని సందర్భాలలో న్యాయవ్యవస్థ కలుగు చేసుకొని వ్యవస్థలన్ని రాజ్యాంగబద్ధంగా నడుచు కోవడానికి న్యాయవ్యవస్థ జోక్యం చేసు



కునేవిధంగా రాజ్యాంగం న్యాయవ్యవస్థకు ప్రత్యేక అధికారాలు కట్టబెట్టిందని అలాంటి అత్యు న్నత న్యాయవ్యవస్థకుప్రథమప్రతినిధిగా ఉన్న న్యాయమూర్తి పై దాడికి ప్రయత్నించడం క్షమిం చరాని నేరం అని వారన్నారు. వందలాదిమంది న్యాయకోవిదుల సమక్షంలో సిజెఐపై దాడికి ప్రయత్నించిన న్యాయవాది రాకేష్ కిషోర్ దేశంలో ఎక్కడా కూడా న్యాయవాద వృత్తి చేయకుండా చేయడమే కాక అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది ఎస్ ప్రభాకర్ రెడ్డి, ట్రెజరర్ ఆదిరెడ్డి నాయక్, లైబ్రరీ సెక్రటరీ టీవీ రమణ బార్ సోసియేషన్ కార్యవర్గ సభ్యులు ఆనంద్ కుమార్, చిన్నయ్య, ఈశ్వర్, పి రెడ్డయ్య, ఎం. నాగేశ్వర రావు, మోహన్ రెడ్డి, హుమయున్ భాష,నాగముని, కే. వరలక్ష్మి, కృష్ణమ్మ, నిరంజన్, కే.ఈ రమణ, ఇలియాస్ భాష, సయ్యద్ భాష, ఆర్డీ ఆనంద్,ఉత్తేజ్‌కుమార్, శివకుమార్, ఎం. జగదీష్, భరత్‌కుమార్‌రెడ్డి, ఇర్షాద్, పవనిష్ రెడ్డి, సి.ప్రవీణ్ , సాంబశివ, రెడ్డి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఈశ్వరమ్మ మఠం చరిత్ర మహిమాన్వితం



## కేస్ అగ్రహారంలో శ్రీ సద్గురు రంగయ్య శాంతా ఆనంద స్వాములు నిర్మించిన క్షేత్రం





**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** చరిత్రకు మారుపేరు ఈశ్వరమ్మ మఠము చరిత్ర మహిమాన్వితం ఆలయ చరిత్ర విశేషంగా అమ్మవారు కొలువుతీరిన క్షేత్రం అమ్మవారి శిష్యుల్లో ఒకరైన శ్రీ శ్రీ సద్గురు రంగయ్య ప్రాంతానంద స్వాముల వారు నిర్మించిన క్షేత్రం అది ఎక్కడో కాదు అన్నమయ్య జిల్లా, చిట్వేలి మండల పరిధిలోని కె ఎస్ అగ్రహారం ,గ్రామంలో1964సంవత్సరంలో నిర్మాణం చేపట్టా రు. సద్గురు రంగయ్య స్వామి ఉన్నంత వరకు కైంకర్యాలు ఈశ్వరమ్మ మఠంలో వైభవపీతంగా జరిగే ఆలయంలో ప్రత్యేక ఉభయ దాతలు ఉం డడం విశేషం ఆలయ ప్రాంగణంలోకి వెళ్ళగానే హోమగుండం, నవగ్రహ మండపం, సీత రాములవారు. దర్శనమిస్తారు. తూర్పు ముఖాన అమ్మవారు చూస్తూ కొలువుతీరినం ఈశ్వరమ్మ భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పిస్తారు. గుండాల కోన క్షేత్రానికి శ్రీ ఈశ్వరమ్మ మఠం అమ్మవారికి ఎంతో చరిత్ర ఉందని అలనాటి పెద్దలు అంటూ ఉండేవారు. ఏడాదికి ఒక్కసారి అమ్మ వారి కైంకర్యాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. ఇరుముళ్ళు కట్టి ఇక్కడి ప్రజలు కాక సుదూర ప్రాంత ప్రజలు ముఖ్యంగా కర్ణాటక, అనంత పురం,తాడిపత్రి,ప్రదేశాలనుండి కూడా ప్రత్యేకంగా భక్తులు విచ్చేసి భక్తిశ్రద్ధలతో అమ్మ వారి కైంకర్యాలలో మాలలు వేసి ఇరుముడిని చెల్లించేందుకు ఆలయానికి చేరుకుంటారు. రంగయ్య స్వామి శిష్యులు ఇప్పటికీ చిట్వేలి మండలంలో ఉండడం విశేషం వారు గురువు చెప్పిన ఆజ్ఞను పాటిస్తూ ఆలయంలో ఇప్పటికి కూడా ఎటువంటి విధా నాలను పాటించకుండా గురువు చెప్పిన విధంగా అమ్మవారికి కంకర్యాలు నిర్వహిస్తారు. రంగయ్య స్వామి మరణానంతరం ఆయన సమాధి కుమ్మరి పల్లెలో ఏర్పాటు చేశారు. రాత్రిపూట అర్ధరాత్రి సమయంలో అమ్మవారిని తలుచుకుని రంగయ్య స్వామి,గ్రామం చుట్టూ తిరిగేవారని ఆ గ్రామస్తులు అంటూ ఉంటారు. నిత్యం అమ్మవారికి కైకర్యాలు నిర్వహిస్తూ ఆయన జీవితం అమ్మవారికి అంకితం చేశారు. ఇప్పటికీ అదే విధంగా అమ్మవారికి కంకర్యాలు నిర్వహిస్తున్నారు. అమ్మవారి ప్రధా నార్చకులు వినయ్ ఆచారి స్వామి, అమ్మవారికి నిత్యం కైంకర్యాలు నిర్వహిస్తారు. ఇప్పుడు మధ్య జరిగిన దసరా బ్రహ్మోత్సవాలలో పదకొండు రోజులపాటు వైభవవేత్తంగా అమ్మవారి కైంకర్యాలు నిర్వహించారు. ప్రత్యేక అలంకారంలో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు. నిత్య అన్నదానం నిర్వహించారు. ఇప్పటికీ ప్రతిరోజు ఏదో ఒక పూజా కార్యక్రమాలు హోమాలు జరుగుతూ ఉండడం ఆలయ విశేషం గాలి ధూళి సోకిన వారు అమ్మవారిని దర్శించుకుంటే సకలం తొలగిపోతా యన్నది ప్రజల నమ్మకం. ఆలయానికి ధర్మకర్తల మండలి వారి చేతుల పైన విశేష పూజలు నిర్వహిస్తారు. ఎంతో చరిత్ర కలిగిన ఆలయ అభివృద్ధికి భక్తుల నుండి సహాయసహకారాలుఆలయానికి అందుతున్నాయి. చూడ ముచ్చటగా ఉన్న ఆ తల్లి రూపం మహిమాన్వితం ఆలయంలో అడుగు పెట్టగానే ఎనలేని ఆత్మవిశ్వాసం మనిషిలో కలుగుతుంది. అంతటి విశిష్టతకలిగినఆలయా నికి విశేషంగా హోమాలు నిర్వహించడం జరుగ ుతుంది. ఆలయాన్ని సందర్శించి అమ్మవారి ఆశీస్సులు ప్రజలు పొందాలని ఆలయ నిర్వహకులు కోరుకుంటున్నారు.

# 10 కిలోల శ్రీ గంధం స్వాధీనం...

### ఇద్దరు నిందితులు అరెస్ట్



**బి కొత్తకోట, మేజర్‌న్యూస్ :** బి కొత్తకోట మండలంలో శ్రీగంధం చెట్లను నరికి అక్రమంగా కర్ణాటక కు తరలిస్తున్న ఇద్దరిని మంగళవారం ఫారెస్ట్ అధికారులు అరెస్టు చేశారు. నిందితుల అరెస్టుకు సంబంధించి మదనపల్లె ఫారెస్ట్ రేంజ్ అధికారి జయప్రదరావు తెలిపిన వివరాల మేరకు.. బి కొత్తకోట మండలం, మొగసాలమర్రికి చెందిన శ్రీనివాసులు 50, తంబళ్లపల్లె మండలం, ఇట్నేనివారిపల్లికి చెందిన టి.శివకుమార్ 23 లు శ్రీగంధం చెట్లను వ్యవసాయ పొలాల వద్ద నరికి,10 కిలోల శ్రీగంధం ను ప్రోగుచేసారన్నారు. అనంతరం మోగసాలమర్రి నుంచి పొరుగు రాష్ట్రానికి శ్రీగంధం తరలిస్తుండగా, హార్సిలీ హిల్స్ ఎఫ్ఎస్ఓ శివకుమార్, ఎఫ్ బి ఓ జయరాం, సుమిత, దేవేంద్ర లు వెళ్లి పథకం ప్రకారం నిందితులను అదుపులోకి తీసుకొని శ్రీగంధం సీజ్ చేసినట్లు తెలిపారు. పట్టుబడిన వారిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని ఎఫ్ఆర్వో తెలిపారు.

# మానవాళికి ఆదర్శనీయం వాల్మీకి రామాయణం

### - ఆర్టీసీ 1,2 డిపోల ఈయు గౌరవాధ్యక్షులు నాగూర్ వలి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** వాల్మీకుల ఆరాధ్య దైవం వాల్మీకి మహర్షి రచించిన రామాయణం నేటి మానవాళికి దిక్సూచి అని మదనపల్లె ఆర్టీసీ 1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు నాగూర్ వలి (షో ఆప్ శీనా) పేర్కొన్నారు.మంగళవారం పట్టణంలోని రాగిమాను సర్కిల్ వద్ద వాల్మీకి మహాసేన స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ముత్తరాశి హరికృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన వాల్మీకి జయంతి వేడుకలకు బిజెపి సీనియర్ నాయకులు చల్లపల్లె నరసింహారెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాగూర్ వలి మాట్లాడుతూ సీతాదేవిని లక్ష్మణుడు అరణ్యంలో వదిలి వెళ్ళినప్పుడు తన ఆశ్రమంలో ఆశ్రయమిచ్చి,సీతాదేవి ద్వారా శ్రీరాముని జీవిత చరిత్రను తెలుసుకొని కళ్ళకు కట్టినట్లు రామాయణం రూపంలో అందించారని కొనియాడారు.వాల్మీకి మహర్షి స్ఫూర్తితో వాల్మీకులు అన్ని రంగాల్లో ముందంజ వేయాలనిఆకాంక్షించారు.ప్రస్తుతం రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం వాల్మీకుల సంక్షేమం,అభ్యున్నతికి ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు.వారి చిరకాల ఆకాంక్ష అయిన ఎస్టీ జాబితా అంశాన్ని పరిశీలిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. అంతేకాకుండా వాల్మీకి మహర్షి అందరికీ ఆదర్శనీయమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వాల్మీకులు,వాల్మీకి మహాసేన నాయకులు పాల్గొన్నారు.

# ములకలచెరువు ఎక్సైజ్ సీఐ హిమబిందుపై వేటు

**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు ఎక్సైజ్ సీఐ హిమబిందుపై వేటు పడింది. ములకలచెరువు కేంద్రంగా నకిలీ మద్యం తయారీని గుర్తిం చడంలో అలసత్వం కారణంగా హిమబిందుపై ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జయరాజ్ సీఐపై వేటు వేశారు. విజయవాడ ఎక్సైజ్ కమిషనర్ ఆఫీసుకు హిమబిందును అటాచ్ చేస్తూ ఉత్తర్వులను మంగళవారం విడుదల చేశారు. ఆమె స్థానంలో లక్కిరెడ్డిపల్లె ఎక్సైజ్ సీఐ కిషోర్‌ను ములకలచెరువు ఎక్సైజ్ సీఐ బాధ్యతలు అప్పగించారు.

# కనుమరుగవుతున్న పల్లె సంస్కృతి



### కట్టెల పొయ్య పైన వంటలు రుచులు ఊరించే వంటకాలు నేటి తరానికి కరువాయే

**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** పల్లె సంపద పల్లె సంస్కృతి వెనకటి తరాల వారికి కరువాయేనా అన్న మాటకు సమాధానం చెప్పే వాళ్లే కరువ య్యారు. ఇంటికి వెళితే కట్టెల పొయ్యి మీద పాలు పొంగించి ఇంటికొచ్చిన చుట్టాలకు మొలక మంచం పై ఆ సిన్నులు కమ్మని చెప్పడం ఆ పిలుపు ఆ పలకరింపు ఆ ప్రేమ ప్రస్తుతం ఉన్నాయా ఆ సంస్కృతి ఉన్నదా అని అనుకుంటే దానికి విరుద్ధంగా ఉండాలని మాటలే వినిపిస్తుంది. పల్లె సంస్కృతి పట్టణాలకు పట్టుకొమ్మ లాంటివని మనందరికీ తెలిసిన విషయమే పండుగలువచ్చినప్పుడు పట్టణాల నుండి పల్లె టూర్లకు వచ్చి పల్లెల్లో మట్టి వాసనను చూసి వాగుల వెంట చెట్ల వెంట తిరుగుతూ మరీ చలి కాలంఅయితేచలిమంటలు కాల్చుకుంటూ పండుగ వాతావరణాన్ని పల్లెలో అత్యంత వైభవంగా జరుపుకుంటారు.ఆ వైభవం ఇప్పుడు ఉందంటారా లేదంటారా ఆలోచించండి మీరే అనే విధానం ప్రతి మనిషిలోనూ కలుగుతుంది. ఆరోగ్య సూత్రాలలో పల్లె సూత్రం చాలా గొప్పదని అలనాటి పెద్దలు అంటారు. పెద్దల మాట సద్దన్న మూట అన్న సామెత ఎక్కడ పుట్టింది ఆ పల్లెలో కాదా అటువంటి పల్లె సంస్కృతి నేటి తరాలకు కూడా కనపడని సంస్కృతి వెనకటి తరాల వరకు ఎలా తెలుస్తుందని అప్పటి పెద్దలు ఇప్పుడు చెప్పు కున్న మాట ఇంటికి పోతే కట్టెల పొయ్యి పైన చేసే వంటలుఆరోగ్యకరమనినిపుణులు ఒక వైపు చెబుతున్న ఆ వంటలు కరువైతున్నాయి. కట్టెల వాడకమే కరువయ్యాయి. అమ్మమ్మ నాన్నమ్మ పొయ్యి దగ్గర కూర్చొని వంటకాలు చేస్తుంటే ఇంటికి వెళ్లిన చుట్టాలు చుట్టూ కూర్చొని అమ్మమ్మ నానమ్మ చేసే వంటకాలను రుచులు ఆరగిస్తూ అప్పట్లో తినేవారు ఆ ఆనందం చెప్పలేనంత అది నేటి తరానికే లేదు వెనకటి తరాలకు కరు వయ్యేనా. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే అప్పటి పల్లె వాతావరణమే ఆరోగ్యకరమనినిపుణులుఅంటున్నారు. పట్టణాలలో కూడా అప్పటి పెద్దలు ఉన్న కుటుంబాలలో కట్టెల పొయ్యి పైనవంట చేసుకుని తినే వారు ఉన్నారని అంటారు. అలాంటి సంస్కృతి పల్లెలో కరువు అయితే ఎలా ఉంటుందో చూడండి అంటున్నారు అలా నాటి పెద్దలు పల్లె సంస్కృతిని కాపాడుకునేందుకు చాలామందిని ఆ సంస్కృతి బాట పడుతున్నారు.మనఆరోగ్యంమన చేతుల్లోనే ఉంచుకొనిఅనారోగ్యంపాలుఎందుకుకావాలని సం స్కృతి నికాపాడుకుందాంఅనిఇక్కడిప్రజలు అంటున్నారు.



# సంబేపల్లి ఎస్సైగా రవికుమార్ బాధ్యతల స్వీకరణ



**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** సంబేపల్లి ఎస్సైగా రవికుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు సంబేపల్లి పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న భక్తవత్సలం తిరుపతికి బదిలీ అయ్యారు. రవికుమార్ గతంలో పుంగనూరు నియోజకవర్గంలోని రామ సముద్రం మండల ఎస్సైగా విధులను నిర్వర్తించారు. సాధారణ బదిలీలలో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సంబేపల్లి పోలీస్ స్టేషన్లో బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# జీతాలు కావాలి...సేవలు వద్దు..

- ప్రజలకు అందుబాటులో లేని సిబ్బంది
- సమయానికి ముందే తాళాలు
- పట్టించుకోని ఉన్నత అధికారులు
- గుర్రప్పగారిపల్లెలో మధ్యాహ్నంకు అంతా మూత








**వీరబల్లి,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం వీరబల్లి మండలం గురప్పగారి పల్లె గ్రామపంచాయతీ నందు సచివాలయం మరియు రైతు భరోసా కేంద్రాలను 2గంటల 50 నిమిషాలకే తాళాలు వేసిన దృశ్యాలు చూసి ప్రజలు జీతాలు కావాలి గానీ ప్రజలకు సేవలు చెయ్యడం ఇష్టం లేదు ఏమో అని ముక్కున వేలేసుకుంటున్నారు. సమయపాలన పాటించకుండా సచివాలయ ఉద్యోగులు ఇష్టం వచ్చినప్పుడు తెరవడం, ఇష్టం వచ్చినప్పుడు మూత వేయడం చేస్తున్నారని, గురప్పగారిపల్లి సచివాలయం, రైతు భరోసా కేంద్రాల అధికారులు సమయపాలన పాటించకుండా విధులకు డుమ్మా కొడుతున్నారనీ, అవసరాలకు వచ్చిన ప్రజలు కార్యాలయాల వద్దకు వచ్చి,మూత వేసి ఉండడం చూసి వెనుతిరిగి పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందనీ పలువురు ఆరోపిస్తున్నారు.మంగళవారం సచివాలయం, రైతు భరోసా కేంద్రం వద్దకు మధ్యాహ్నం అవసర నిమిత్తం ప్రజలు రాగా కార్యాలయాల్లో సిబ్బంది ఎవరూ లేకపోవడం, తాళాలు వేసి ఉండడం చూసి తిరిగి ఇంటికి వెళ్లి పోయారు. సచివాలయాల్లో అరకొర సిబ్బంది ఉన్న ఇలా విధుల సక్రమంగా నిర్వర్తించక పోవడం పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారుల చర్యలు తీసుకొని సమయపాలన పాటించని, విధులకు డుమ్మా కొట్టిన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు





# ప్రమాదకర చెట్లు తొలగింపు

నేటి దినపత్రిక సూర్య ఎఫెక్ట్

– విద్యుత్ అధికారుల స్పందన





**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్ట స్థానిక ఫారెస్ట్ బంగ్లా ప్రహరీ గోడకు ఆనుకొని కొన్ని దుకాణదారులు వ్యాపారాలు నిర్వహిస్తున్నారు ఫారెస్ట్ బంగ్లాలో ఉన్న చెట్లు పెద్దవి కావడంతో విద్యుత్తు తీగలపై వాలి పడిపోవడంతో తరచూ దుకాణదారులకు విద్యుత్ సరఫరా అంతరాయంతోపాటు వ్యాపారస్తులు విద్యుత్ షాక్ లాంటి ప్రమాదాలు జరుగుతూ ఉండడంతో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం అన్న కథలాన్ని గత సూర్య పత్రికలో వార్తా కథనాన్ని ప్రచురించడం జరిగింది ఈ వార్త కథనంపై అధికారులు స్పందించి వెంటనే విద్యుత్ తీగలపై వాలి ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడంతో వ్యాపారస్తులు ప్రజలు సూర్య పత్రిక వార్త కథలానికి విద్యుత్ అధికారుల స్పందన బావుందని హర్ష వ్యక్తం చేస్తున్నారు.

# ఒంటిమిట్ట ఎస్సై బాధ్యతలు చేపట్టిన ప్రణయ్ కుమార్ రెడ్డి



**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్ :** ఆంధ్ర భద్రాద్రిగా వీర్రాజులుతున్న ఏకశిలా నగరం ఒంటిమిట్ట కుఆరు నెలల విరామం తర్వాత ఎట్టకేలకు ఏకశిలా నగరానికి ఎస్సైగా జి. ప్రణయ్ కుమార్ రెడ్డి మంగళవారం నాడు బాధ్యతలు తీసుకున్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు చింతకొమ్మదిన్నె నుండి ట్రైని ఎస్సైగా ఒంటిమిట్టకు బదిలీ చేశారని ఒంటిమిట్ట సిఐ బాబు తెలిపారు.

# జీఎస్టీ సంస్కరణలపై వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు

**రాజంపేట, మేజర్ న్యూస్:** జీఎస్టీ సంస్కరణలపై రాజంపేట మండ లం కొత్త బోయినపల్లి పీఎం శ్రీ ఎస్ జె ఎస్ ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలను మంగళవారం పాఠశాల ఆవరణంలోప్రధానోపాధ్యారాలు భారతి ఆధ్వర్యంలో నిర్వహించారు. సచివాలయ సిబ్బంది ఎస్.భాషా,చరణ్, ఉపాధ్యాయులు ఓబులేసు, శేషగిరి,రాజయ్య,ఎస్వీ రామరాజు, చెన్న కేశవులు,చిత్ర లేఖనం ఉపాధ్యాయులుదార్లశ్రీనివాసులుఆచారి జీఎస్టీ సంస్కరణలపై జరుగుతున్న వ్యాసరచన చిత్రలేఖన పోటీలనుపరిశీలించారు,చిత్రలేఖనం పోటీలలో వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో విజయలక్ష్మి 8వ తరగతి, ఎస్.సమీరా 10 తరగతి,నిహారిక 8వ తరగతి నిలిచారు.వ్యాసరచన పోటీలలో వరుసగా రామ్ దేశ్ బాబు 9 వతరగతి, అన్నమయ్య 6 వతరగతి, గాయత్రి 8వ తరగతి నిలిచారు.ఈ కార్య క్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# వాల్మీకుల ఎస్టీ జాబితా అంశాన్ని సిఎం దృష్టికి తీసుకెళ్తాం

– ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా వెల్లడి – విఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకలు




**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** వాల్మీకులచిరకాల స్వప్నం ఎస్టీ జాబితాలో చేర్చడం కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్ళి న్యాయం జరిగే విధంగా చూస్తామని ఎమ్మెల్యే షాజహాన్ బాషా ప్రకటించారు.మంగళవారం వాల్మీకుల ఆరాధ్య దైవం అధికవి వాల్మీకి జయంతి వేడుకలు వాల్మీకి రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో వ్యవస్థాపక అధ్యక్షులు పొదల నరసింహులు అధ్యక్షతన ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా హాజరయ్యారు.ఈ సందర్భంగా స్థానిక చిత్తూరు బస్టాండ్ కూడలి నందు గల వాల్మీకి విగ్రహనికి పూజలు చేసి కొబ్బరికాయ కొట్టారు.అనంతరం వాల్మీకి సాధన సమితి ప్రతినిధులతో కలసి అన్నప్రసాద వితరణ కార్యక్రమం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వాల్మీకి సోదరులకు వాల్మీకి జయంతి శుభాకాంక్షలు తెలిపారు.వాల్మీకుల వెనుకబాటు తనం పోగొట్టి వాల్మీకులను అభివృద్ధి చేసి వారికి ప్రత్యేక స్థానం కల్పిస్తామని ఆకాంక్షించారు.పొరుగు రాష్ట్రాలు, పొరుగు జిల్లాల్లో వాల్మీకులు ఎస్టీ జాబితాలో ఉండగా ఇక్కడ మాత్రమే బిసిలుగా కొనసాగ డంపైన వారి అభ్యంతరం సమంజస మైనదేన న్నారు.వాల్మీకుల వెనుకబాటుతనాన్ని గుర్తించి, దాన్ని ప్రారదోలి వారిని ఎస్టీ జాబితాలో చేర్చి అభివృద్ధి పథంలోకి తీసుకురావడమే తమ ఆకాంక్ష అని పేర్కొన్నారు.అనంతరం టీడీపీ రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ వాల్మీకి మహర్షికి మన ప్రాంతంలో చాలా చరిత్ర ఉందని పేర్కొన్నారు.వాల్మీకి జయంతి దేశంలోని హిందువులందరికి పండుగ దినమన్నారు.వాల్మీకిలందరు మహర్షిని ఆదర్శంగా తీసుకుని ఐకమత్యంగా ముందుకు సాగి హక్కు లను సాధించుకోవాలని కోరారు.పొదల నరసిం హులు మాట్లాడుతూ వాల్మీకి జయంతి సందర్భంగా హిందువులందరు మహర్షి జయంతి ని పండుగలా జరుపుకుంటున్నారని వారికి శు భాకాంక్షలు తెలిపారు.కూటమి ప్రభుత్వం వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చుతామని ఇచ్చిన హామీ అమలు చేయడంలో తీవ్ర జాప్యం తగదని పేర్కొన్నారు.ప్రభుత్వం దీనిపై సానుకూలంగా స్పందించని పక్షంలో రానున్న రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రామాలయాల్లో వాల్మీకి విగ్రహాలను ప్రతిష్టిం చాలని కోరారు.వాల్మీకి జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాగినేని రఘు పతినాయుడు,మేకలవిజయ్ మోహన్,పూల కుంట్ల హరిబాబు,బొగ్గిటి కృష్ణమూర్తి,టేకుపల్లి శ్రీని వాసులు, రాటకొండ మధు బాబు,మాజీ కౌన్సిలర్ పులి మహా లక్ష్మి,రాధమ్మ,బండి ఆనంద్,పిటియం శివ ప్రసాద్,పారపట్ల వేణు,తేజ,నాని,పెద్దపోడు చంద్రాయుడు,గౌరమ్మ,పార్వతమ్మ,నవీన్ చౌదరి, మాల మహానాడు యమల సుదర్శనం, గుండా రామచంద్రతోపాటుపలువురు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు సిజె రామకృష్ణ గవాయిపై దాడి దుర్మార్గం: కఠినంగా శిక్షించాలి




**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి రామకృష్ణ గవాయిపై సనాతవాది మతోన్మాది బూటుతో అడ్వకేట్ కిషోర్ దాడి చేయడం దుర్మార్గమని రైల్వే కోడూరు సిఐటియు ఆఫీసులో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా, సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్, రైల్వే కోడూరు సిఐటియు మండల కార్యదర్శి, పి జాన్ ప్రసాద్, కోశాధికారి హరి నారాయణ, మాట్లాడుతూ ముఖ్యంగా భారత రాజ్యాంగంలో అత్యున్నతమైనటువంటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి సహించరానిదని తెలిపారు .న్యాయబద్ధంగా ప్రజాస్వామ్య పద్ధతిలో రాజ్యాంగపరంగా తీర్పులిస్తున్న సుప్రీంకోర్టు సీజే పై దాడి చేసి బెదిరించే ధోరణి చేయడం వారి మతతత్వ ఉన్మాదానికి అవివేకానికి నిదర్శనం అని తెలిపారు. బెదిరింపులతో భయాందోళన సృష్టిం చడం మూరత్వంఅని తెలిపారు. ఇలాంటివి భారత రాజ్యాంగ అమలులో ఉన్న భారతదేశంలో సాధ్యం కాదని తెలిపారు. దళిత న్యాయమూర్తి అంబేద్కర్ వాసుల కావడమే ఈ దాడికి ప్రధాన కారణమన్నారు.ఇలాంటి పరిస్థితిలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని వారు తెలిపారు. ఇట్లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉన్నదని రాజ్యాంగంలో చాలా స్పష్టంగా ఉన్నదని తెలిపారు.సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సీజే దాడికి ప్రయత్నం చేసిన వారిపై సమయమనం పాటించటం సీజే గొప్పత నానికి నిదర్శనం అని తెలిపారు. ఇలాంటి సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆ విధంగా ఉండడం గొప్పతనమని కొనియాడారు .కనుక దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ఈ దాడిని అందరూ ఖండించాలని వారు పిలుపునిచ్చారు

# వాల్మీకి జయంతి వేడుకల్లో పాల్గొన్న శ్రీరామ్ చినబాబు

– ఘనస్వాగతం పలికిన వాల్మీకి మహాసేన నాయకులు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** వాల్మీకి మహాసేన ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని రాగిమాను సర్కిల్ వద్ద వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈ వేడుకలకు తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చిన బాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా ఆయనకు వాల్మీకి మహాసేన స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ముత్తరాశి హరికృష్ణ ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు.ఇందులో భాగంగా వాల్మీకి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాల్మీకులకు అన్నివిధాలా అండగా ఉంటామన్నారు.ఏపీలోని కూటమి ప్రభుత్వం వాల్మీకుల సంక్షేమం, అభ్యు న్నతికి పెద్దపీట వేస్తోందన్నారు. ఎమ్మెల్యే, ఎంపీ ,నామినేటెడ్ పదవులలో వాల్మీకులకు ప్రాధాన్యత కల్పించడం జరుగుతోందన్నారు. వాల్మీ కుల న్యాయపరమైన సమస్యలను ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.అనంతరం మాజీ కౌన్సిలర్ సాకే లక్ష్మీదేవి నివాసంలో టిడిపి నాయకులతో కలిసి విందులో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ జనరల్ సెక్రటరీ దొరస్వామి నాయుడు, బీజేపీ యువనాయకులు శ్రీకాంత్,పొదల నరసింహులు,మాజీ కౌన్సిలర్ లక్ష్మీదేవి,మిద్దింటి రవికిరణ్,దేవరింటి సుధాకర్, మాజీ కౌన్సిలర్ ఎర్రబాబు,నల్లబోతుల సుదర్శన్ బాబు,మేకల విజయ్ మోహన్,రాజన్న,పొదల శివ,సాకే కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో జెసిబి డ్రైవర్ మృతి



**పీలేరు, మేజర్ న్యూస్ :** పీలేరు మండలం ఇందిరమ్మ కాలనీలో నివాసముంటున్న ధనుంజయ్ వృత్తిరీత్య జెసిబి డ్రైవర్‌గా పని చేస్తు న్నాడు గత వారం రోజుల క్రితం భార్యతో గొడవపడడం జరిగిం దని భార్య పావని తెలియజేశారు.వారం రోజుల క్రితం వారి అమ్మ గారి ఇంటికి వెళ్లడం జరిగిందని. ఈ మధ్యకాలంలో ఏం జరిగిందో తెలియదని మృతుడి తమ్ముడు గంగాధర్ ఇంటికి వెళ్లి చూడగా మృతుడు ధనుంజయ్ ఉరి వేసుకున్నట్టు చూసి పోలీసులకు బంధు మిత్రులకు సమాచారం ఇవ్వడం జరిగిందని మృతుడి భార్య పావని తెలియజేశారు. పీలేరు పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం ఇవ్వడం జరిగింది.

# ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** పోలీస్ పటాలయంలో వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి మండలంలోని భాకరాపేట సమీపాన ఉన్న 11వ పోలీస్ పటాలయంలో మంగళవారం వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సం దర్భంగా కమాండెడ్ ఆనంద్ రెడ్డి మాట్లా డుతూ మహర్షి వాల్మీకి సంస్కృత సాహిత్యంలో పేరు గల కవి అని మరియు రామాయణాన్ని రచిం చినటువంటి సూపర్ సిద్ధ కవి అని తెలిపారు ఈ కార్యక్రమంలో కమాండెడ్ ఆనంద రెడ్డి, అసిస్టెంట్ కమాండెడ్, వెంకటరెడ్డి, రాజశేఖర్ ఏ ఆర్ ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు

# ఆరోగ్యకరమైన ఆహారం,వ్యాయామంతో మధుమేహాన్ని నియంత్రించవచ్చు




**మదనపల్లి రూరల్,మేజర్‌న్యూస్ :** ఆరోగ్యకరమైన ఆహారం,వ్యాయామం, సమయానికి మందులు తీసుకోవడం ద్వారా మధుమేహ వ్యాధిని నియంత్రి ంచవచ్చునని లయన్ పి.సుబ్రహ్మణ్యం నాయుడు అన్నారు.మంగళవారం స్థానిక మల్లికార్జున సర్కిల్ వద్ద లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత రక్త పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధుమేహం అనేది రక్తంలో చక్కెర స్థాయి అధికంగా ఉండే దీర్ఘకాలిక వ్యాధి అని,ఇది సాధారణంగా ఇన్సులిన్ హార్మోన్ లోపం లేదా దాని ప్రభావం తగ్గడం వల్ల వస్తుందన్నారు.తగిన జాగ్రత్తలు తీసుకుంటే మధుమేహం ఉన్నవారూ ఆరోగ్యంగా,సంతోషంగా జీవించవచ్చునన్నారు.ఈ కార్యక్రమంలో లయన్ సుబ్రహ్మణ్యం నాయుడు,లయన్ సుబ్బారెడ్డి లయన్ సంతోష్ కుమార్,లయన్ చిన్న రెడ్డి,లయన్ డాక్టర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# అల్ట్రాటెక్ కౌంటర్ మీటింగ్ తాపీ మేస్త్రీల సమావేశం

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు స్థానిక మద్రాస్ రోడ్‌లో ఉంటున్న జిఎస్‌కేట్రేడింగ్‌కంపెనీఆధ్వర్యంలో తాపీ మేస్త్రీల సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశంలో అల్ట్రాటెక్ ఇంజనీర్ చైతన్య మాట్లాడుతూ నూతనంగా నిర్మించబోయే ఇంటి గురించి మరియు నిర్మాణంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వారు క్లుప్తంగా వివరించడం జరిగినది. అయితే రైల్వేకోడూరు డీలర్ జి ఎస్ కే ట్రేడింగ్ కంపెనీ గునిశెట్టి సాయికుమార్ మాట్లాడుతూ రైల్వే కోడూరు పరిసర ప్రాంతాల్లో నిర్మించబోయే ఇంటి గురించి మేస్త్రీలకు ఇంటి యజమానులకు ఏ సిమెంట్ వాడాలి ఏ మోతాదులో వాడాలి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయం గురించి ఆయన మేస్త్రీలకు వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు తాపీ మేస్త్రి లో బిల్డర్స్ కాంట్రాక్టర్స్ మొదలగువారు పాల్గొనడం జరిగినది.



## ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో క్యాంపస్ ఇంటర్వ్యూలు

– 10 మంది విద్యార్థులకు ఉద్యోగాలు



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** పుంగనూరు రోడ్డు నందు గల ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం స్టాండ్ ఫర్ యు సొల్యూషన్స్ సంస్థచే ప్రాంగణఎంపికలు నిర్వహించచారు.ఈ సందర్భంగా వివిధ విభాగాల నుంచి 10 మంది విద్యార్థులు 3.5 లక్షల వార్షిక వేతనంతో ఎంపికైనట్లు వి స్టాండ్ ఫర్ యు సొల్యూషన్స్ సంస్థ హెచ్ ఆర్ మేనేజర్ తేజస్ గౌడ ధ్రువీకరించారు.కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తల్లిదండ్రులకు కళాశాలకు గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.రాయుడు విద్యార్థులను అభినం దించారు. మా కళాశాలలో తరచూ ప్రాంగణ నియామకాలు జరుగుతున్నాయి. విద్యార్థులఉజ్వల భవిష్యత్తు బాటలు లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో ప్లేస్మెంట్ ఆఫీసర్,సి.మనోజ్ కుమార్ వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

## మండలంలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

– అధికారులకు పెద్దమండ్యం ఎంపీపీ రమేష్ పూర్ణిచంద్రిక ఆదేశం



**పెద్దమండ్యం,మేజర్‌న్యూస్ :** మండలంలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని అధికారులను పెద్దమండ్యం మండల ఎంపీపీ రమేష్ పూర్ణిచంద్రిక ఆదేశించారు.మంగళవారం ఎంపీడీవో శ్రీధర్ రావు అధ్యక్షతన మండల సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది.ఈ సమావేశానికి మండలంలోని అధికారులు ప్రగతి నివేదికలతో హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మండలంలో సిసి రోడ్లు,మురుగునీటి కాలువలు నిర్మాణాలను సకాలంలో పూర్తి చేయాలన్నారు.ముఖ్యంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గ్రామాలలో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని,అంటువ్యాధులు,విషజ్వరాలు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.వైద్యులు,వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.అధికారులు,ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి బాటలు వేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలోమండలస్థాయిఅధికారులు,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# పోస్ట్ ఆఫీస్‌లో మరిన్ని మెరుగైన సేవలు




**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** అక్టోబర్ 7వ తేదీ నిర్వహించిన పోస్టల్ డిసిడిపి క్యాంపెన్లో భాగంగా కోడూర్ పట్టణ ప్రాంతంలో వీధివీధుల ప్రతి వ్యాపార దుకాణాలకు వెళ్లి పోస్టల్ మెరుగైన సేవలను కోడూరు సబ్ పోస్ట్ మాస్టర్ శ్రీనివాసులు తెలియజేయడం జరిగింది. వారు మాట్లాడుతూ పోస్ట్ ఆఫీస్‌లో ఈ ఆధునిక కాలానికి అనుగుణంగా డిజిటల్ సేవలను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని వారు తెలియజేశారు. అదేవిధంగా పొదుపు పథకాలలో వడ్డీ రేట్లు పెరుగుదల ఉన్నట్లు వారు వెల్లడించారు. పోస్ట్ ఆఫీస్ కు అనుసంధానమైన ఐపిపిబిలో జిఏజి పాలసీ ప్రమాదం జరిగిన వెంటనే 10 లక్షల బీమాను అందించడంలో ప్రధాన స్థానంలో నిలిచిందన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కోడూరు పోస్ట్ మాస్టర్ మాట్లాడుతూ తపాలా వ్యవస్థలో ఉండే జీవిత బీమా లకు "0" జి.ఎస్.టి నీ గత నెల 22వ తేదీ నుండి ప్రారంభం కావడంజరిగిందనితెలియజేశారు. మరింత మెరుగైన సేవలు కోసం యూపీఐ లావాదేవీల వ్యవహారంలో ఎప్పటికప్పుడు నగదు జమ కావడంలో ప్రధానంగా ఐపిబిపి మర్చంట్ కీలకపాత్ర పోషిస్తుందన్నారు. పొదుపు పథకాలలో రికరింగ్ డిపాజిట్ మరియు నేషనల్ పెన్షన్ స్కీం లలో వడ్డీ రేట్ల పెరుగుదల జరిగింది అన్నారు. అదేవిధంగా కోడూరు సబ్ పోస్ట్ ఆఫీస్ పోస్ట్మాన్ నాగ ముని మాట్లాడుతూ కోడూరు పోస్ట్ ఆఫీస్‌లో ఎన్నో ఏళ్ల నుండి ఆధార్ సర్వీస్ సేవలను అందిస్తున్నామని వారు గర్వంగా తెలియజేశారు. ఇలాంటి మెరుగైన సేవలను ప్రజలందరూ పొందాలని ఈ క్యాంపెయిన్ ముఖ్య ఉద్దేశంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ పోస్టల్ సిబ్బంది అందరూ పాల్గొనడం జరిగిందని తెలియజేశారు.



## మండల సమావేశంలో అధికారులపై ప్రజా ప్రతినిధులు ఆగ్రహం



**పెద్దమండ్యం, మేజర్‌న్యూస్ :** పెద్దమండ్యం మండల అభివృద్ధి కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ పూర్ణచంద్రక రమేష్ ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు,ఈ సమావేశంలో మండలంలోని స్థానిక సర్పంచ్ బాషా మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షానికి గుంతలమైన, ప్రమాదాలు జరుగుతున్న ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోలేదని కుషాయితీ నది పైన బ్రిడ్జి నిర్మాణం, విద్యానగర్ కాలనీలో జెండా మాను వద్ద రోడ్డు గుంతలమైన అధికారులు పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు, అనంతరం వ్యవసాయ అధికారి సురేష్ బాబు మాట్లాడుతూ మండలానికి ఇప్పటివరకు 230మెట్రిక్ టన్నులు యూరియా రావడం జరిగిందని, ప్రతి ఒక్క రైతు పంట నమోదు చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు, కలిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, కస్తూర్బా గురుకుల పాఠశాలలో తాగునీటి సమస్య ఉందని ఎంఈఓ 2 రామకృష్ణ సభ దృష్టికి తీసుకెళ్లారు, పశు వైద్యాధికారి డాక్టర్ ఉస్మాన్ మాట్లాడుతూ కలిచర్ల పెద్దమండ్యం, పశువైద్యశాలలో ప్రహరీ గేట్లో మరమ్మతుకు నోచుకోలేదని అన్నారు.పశువులకు గాలికుంటు టీకాలు వేయడం జరుగుతుందని పేర్కొన్నారు, ఆర్డబ్ల్యూఎస్ జె ఈ అశోక్ కుమార్ మాట్లాడుతూ గండికోట రిజర్వాయర్ నుండి కలిచర్లలో నిర్మించు సంపుకు నీళ్లు రావడం జరుగుతుందని, దీనివల్ల మండలం లో తాగునీటి సమస్యకు పరిష్కారం దొరుకుతుందన్నారు.ఎస్సై వెంకటేశ్వర్లు మాట్లా డుతూ ప్రమాదాలు నివారణ కోసం ద్విచక్ర వాహ నం దారులు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని, వాహనాలు మైనర్లు నడిపిన, మద్యం సేవించి నడిపిన, రికార్డులు లేకపోయినా జరిమానా విధించి కేసులు నమోదు చేస్తామన్నారు. పనులు చేసి సంవత్సరాలు గడుస్తున్న బిల్లు అందలేదని శివపురం సర్పంచ్ గంగులమ్మ ఆవేదన వ్యక్తం చేశారు, గాలివీడు వెళ్లే రహదారిలో చెరువుగట్టు పైన వ్యక్తపదార్థాలు వేయడంతో దుర్వాసన వస్తున్నదని టిడిపి నాయకులు నారా శ్రీనివాసలు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీధర్ రావు, సిడిపిఓ సుజాత, విద్యుత్ శాఖ ఏఈ రామ్మూర్తి నాయక్, ఏపీఓసురేందర్‌రెడ్డి, ఏటీఎం నరసింహులు, వాటర్ షెడ్ పిఓ రవీంద్రుడు, హౌసింగ్ ఏఈ అక్రమ్ ఆలీ ఖాన్, యు ఆర్ డి జనార్ధన్, పంచాయతీ కార్యదర్శులు, కో ఆప్షన్ నెంబర్ ఖాదర్ వలీ, జడ్పిటిసి పీరమ్మ దొరస్వామి నాయక్, మండలం ఉపాధ్యక్షులు చంద్రారెడ్డి శారదమ్మ, సర్పంచులు నటరాజు నాయక్, భయ్యా రెడ్డి విశ్వనాథ్ రెడ్డి, సుధాకర, ఎంపీటీసీలో గీతా రామిరెడ్డి, నాగేశ్వరి శ్రీనివాస్, జయరాం టిడిపి నాయకులు నారా శ్రీనివాసులు, రఘునాథ్ యాదవ్, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ మద్యం కేసును సిబిఐకి అప్పగించాలి

– దీని వెనుక ఉన్న పెద్దలని గుర్తించి వెంటనే అరెస్టు చేయాలి – వైఎస్సార్సీపీ నాయకులు డిమాండ్




**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మొలకలచెరువులో వెలుగు చూసిన కోట్లాది రూపాయల కల్తీ మద్యం కేసును సిబిఐకి అప్పగించి సమగ్ర విచారణ జరిపించాలని తంబళ్లపల్లె నియోజకవర్గ వైసిపి నాయకులు డిమాండ్ చేశారు.ఈ మేరకు మంగళవారం మదనపల్లెలోని స్థానిక ప్రెస్ క్లబ్ నందు విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వైసీపీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఆర్. సి ఈశ్వర్ రెడ్డి,రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి ఆముదాల మధుసూదన్ రెడ్డిలు మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభుత్వంలో అరాచకాలకు అడ్డు అదుపు లేకుండా పోతుందన్నారు.ఇందుకు నిదర్శనమే మొలకలచెరువు మండల కేంద్రంలో కోట్లాది రూపాయల కల్తీ మద్యం వెలుగు చూసిందన్నారు.తంబళ్లపల్లె నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్రా రెడ్డి ఆధ్వర్యంలో పెద్దఎత్తున కల్తీ మద్యం తయారవుతున్నా అతనికన్నా పెద్ద తలకాయ ఉందని వైసీపీ నాయకులు ఆరోపించారు.దీనిపై సమగ్ర విచారణ జరిపి ప్రజలకు నిజానిజాలు వెల్లడించాల్సిన అవసరం ఉందన్నారు.వైసిపి హయాంలో పెద్ద ఎత్తున మద్యం కుంభకోణం జరిగిందని లేనిపోని ఆరోపణలు సృష్టించి,సంబంధం లేని మద్యం కుంభకోణం కేసులో ఎంపీ మిథున్ రెడ్డిని అరెస్టు చేసి 72 రోజులు పాటు జైల్లో పెట్టడం దుర్మార్గమన్నారు.అవినీతి,అక్రమాలన్నీ టిడిపి హయాంలో జరుగుతున్నాయని,వీటిని ప్రజలు గమనిస్తున్నారన్నారు.ఈ అక్రమ కల్తీ మద్యం కేసులో ఎవరైతే పెద్దతలకాయ ఉన్నారో వారిని బట్టబయలు చేసి వెంటనే అరెస్టు చేసి రిమాండ్ కు తరలించాలని డిమాండ్ చేశారు.2024 ఎన్నికల్లో ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే,దాసరిపల్లి జయచంద్రారెడ్డికి టిడిపి అభ్యర్థిగా బీ ఫారమ్ ఇచ్చారని గుర్తు చేశారు.ఇప్పుడు జయచంద్రారెడ్డికి కల్తీమద్యం మరకలు అంటడంతో వెంటనే అతను వైసీపీ మనిషి అని బురద జల్లడం హాస్యాస్పదంగా ఉందన్నారు.ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కల్తీ మద్యానికి అవసరమైన ముడి సరుకు ఎక్కడినుంచి వచ్చింది,అందుకు తగ్గ మిషనరీ ఎవరి ప్రమేయంతో ఇక్కడికి చేరింది,వీటి మూలాలు ఎక్కడెక్కడున్నాయి తదితర అంశాలపై సమగ్ర దర్యాప్తు చేపట్టి అసలైన నేరస్తులను ప్రజలముందు పెట్టాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో వైసిపి నాయకులు నాగిరెడ్డి,సాంబ, సురేంద్రనాథ్, ప్రసాద్ రెడ్డి,రామచంద్ర,శ్రీనివాసులు,ఖాదరవల్లి తదితరులు పాల్గొన్నారు.